కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
మంగళవారం 26, మార్చి 2024 16 పేజీలు



## రాష్ట్ర ప్రజలందరికీ హెల్త్ ప్రొఫైల్ కార్డులు

- జూలై నుండి అమలు
- రాష్ట ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రానున్న జూలై నెల నుండి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందించనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని ఒక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ఆధార్‌కార్డు ఆధారంగా హెల్త్ ప్రొఫైల్ కార్డును స్మార్ట్‌కార్డు లాంటిది అందించనున్నామని ఆయన తెలిపారు.

2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 36

సహర్
ఉ॥ 04 : 59

# దేవతలు నడియాడిన ప్రాంతం జమ్మికుంట

- భక్తితోనే మానవ జీవితం సుసంపన్నం
- దేవతల ఆరాధ్య వృక్షం (జమ్మి) చెట్టు..
- శతచండీయాగం నిర్వహించాలని..
ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా
- శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి పీఠాధిపతి స్వామి విద్యా శంకర భారతి

16 లో..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చిన్ననాటి నుండి తల్లిదండ్రులు తమ పిల్లలకు అధ్యాత్మిక జీవనంవైపు అడుగులు వేయించాలని, ఆ అధ్యాత్మికత వారి జీవితంలో ప్రశాంత జీవన విధానాలకు బాటలు వేస్తుందని, తోటి మనిషిని.. సాటి మనిషిగా దైవత్వంతో కూడిన ప్రవర్తనను పిల్లలు పుణికిపుచ్చుకుంటారని పాశ్చాత్య విధానానికి ఎంత మాత్రం అవకాశం ఇవ్వద్దని, ఈ భారతభూమి పుణ్యభూమి అని, వేదాలు, ఉపనిషత్తులు, ఋషులు, పుంగమ పురుషులు, జన్మించిన గడ్డ అని, భారత భూమి అంటేనే.. పాశ్చాత్య దేశాలు చేతులెత్తి సంస్కరించే స్థాయికి చేరుకున్నామని, పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతి స్వామి అన్నారు. అపరశబరిమలైగా పిలువబడుతున్న ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 25వసంతాల ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవానికి సోమవారం పుష్పగిరి పీఠం నుండి శ్రీశ్రీశ్రీ స్వామి విద్యా శంకర భారతి ముఖ్య అతిథిగా హజరైయ్యారు.

# రాత మారని నేత



### బతుకమ్మ చీరల ఆర్డరు ఇవ్వని ప్రభుత్వం
### బంద్ అయిన మరమగ్గాలు

2లో...

### ప్రైవేట్ ఆర్డర్లు చూసుకోవాలన్న సంచాలకులు
### నేతన్నలకు మొదలైన కష్టాలు

సిరిసిల్ల బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త: నేతన్నల రాత మారడం లేదు... వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా ఉన్న సిరిసిల్లలో అధిక బాగం నేతన్నల కుటుంబాలే.. గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వ ఆర్డర్లతో చేతినిండా పనితో కాలం గడుపుతూ వస్తున్న నేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డరు రాకపోవడంతో మరమగ్గాలు బంద్ అయి కార్మికులకు పని లేకుండా పోయింది. నేతన్నలకు ఉపాధినందించడంలో బతుకమ్మ చీర ముఖ్యపాత్ర పోషించింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ప్రత్యక్షంగా... పరోక్షంగా ఇప్పటి వరకు వేలాది ముఖాలపై సంతోష రేఖలు ప్రసరించాయి. వేలాది నేత కుటుంబాలను బతుకమ్మ చీర బతికిస్తూవస్తోంది.

# హోలీ వేడుకల్లో బండి సంజయ్



2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: హోలీ పండుగను పురస్కరించుకొని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సోమవారం కరీంనగర్‌లో హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్‌పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్‌కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దపల్లి పార్లమెంట్ ముగ్గురికి ప్రతిష్టాత్మకమే





- తాత పేరు నిలబెట్టాలని వంశీకృష్ణ తపన
- నరేంద్ర మోడీ కోసం గెలిచి తీరాలని గోమాస శ్రీనివాస్
- బిఆర్ఎస్ పార్టీ ఇమేజ్ పెరగాలని ఈశ్వర్ ఆరాటం

గోదావరిఖని, ప్రభాతవార్త: పెద్దపల్లిలో ప్రధాన పార్టీలు మూడు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. తాత స్వర్గీయ జి.వెంకటస్వామి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొంటున్న గడ్డం వంశీకృష్ణ ఈ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇక మరో జాతీయ పార్టీ భాజాపా అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కూడా దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం వీస్తున్న ఈ తరుణంలో గెలుపే ఏకైక లక్ష్యం అంటున్నారు.


2లో...

# రాత మారని నేత



మొదటి పేజీ తురువాయి..

సిరిసిల్ల మరమగ్గానికే బతుకమ్మ చీర ఊపిరినిస్తోందని అనడంలో ఎలాంటి సంశయం లేదు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక బతుకమ్మ చీరల ఆర్డరును ఇప్పటి వరకు కూడ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో నేత కార్మికుల బతుకు ప్రశ్నార్థకంగా మారింది. ఏటా గత ఫిబ్రవరి మాసంలోనే నేత కార్మికుల కోసం ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డరును ఇచ్చేది. ఈ సారి మాత్రం ఇప్పటి వరకు ఆర్డరు రాకపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో తిరిగి సంక్షోభం నెలకొంటుందనే భయం మాత్రం కార్మికులకు, ఆసాములకు, వ్యాపారులకు పట్టుకుంది. బతుకమ్మ చీరల ఆర్డరు ఇవ్వకపోవడంతో ఇప్పటికే మరమగ్గాలు బంద్ అయ్యాయి. ప్రతి ఏటా సుమారు కోటి బతుకమ్మ చీరల తయారీకి కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయించేది. గతంలో నిత్య సంక్షోభ కార్మిక క్షేత్రంగా పేరొందిన సిరిసిల్లలో కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉండి వస్త్ర పరిశ్రమ స్థంబించిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఉపాది లేక ఆత్మహత్యలు, ఆకలి చావులు ప్రతి నిత్యం జరిగేవి. మంత్రి కెటిఆర్ ఇక్కడి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బతుకమ్మ చీరలతో పాటు స్కూల్ యూనిఫాంస్, రంజాన్ వస్త్రాలు కూడ ఇక్కడి నేత కార్మికులకు ఇవ్వడంతో నేతన్నలకు ఆర్థికంగా వెసులుబాటు దొరికింది. ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను కట్నంగా అందించడంతో కార్మికులకు ఏడాదిలో ఆరు మాసాలకు పైగా పని దొరికేది. గత కొన్ని సంవత్సరాలుగా నేత కార్మికులకు, వస్త్ర పరిశ్రమకు ఆటంకాలు లేకుండ నడుస్తున్న క్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఇంకా తమకు



న్యాయం జరుగుతుందని ఉపాది అవకాశాలు ఎక్కువవుతాయని కార్మికులు ఆశించారు. బతుకమ్మ చీరల ఆర్డర్లతో కేవలం కొంత మంది పెద్ద వ్యాపారులకే లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ నాయకులు అనేక సార్లు గతంలో ఆరోపించారు. దీంతో ప్రభుత్వం రాగానే తమకు ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు రాకపోవడంతో మరమగ్గాలు బందయిపోయాయి. సిరిసిల్లలో మరమగ్గాల చప్పుడు ఆగిపోయింది. ఇటీవల చేనేత జౌళి శాఖ సంచాలకులు సిరిసిల్ల పర్యటనలో ప్రభుత్వ ఆర్డర్లపై కార్మికులు ఆదారపడవద్దని స్పష్టంగా చెప్పడంతో నేత కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఆర్డర్లు ఇకపై వచ్చే అవకాశం లేదని ప్రైవేటు ఆర్డర్లు చూసుకోవాలని చెప్పడంతో ఆసాములు, కార్మికులు గత కొద్ది రోజులుగా మగ్గాలు బంద్ చేసి పని లేకుండ ఉన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్‌లు లేకపోవడంతో సిరిసిల్లలో సుమారు 19 వేలకు పైగా మరమగ్గాలు మూగబోయాయి. ఈ మగ్గాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలు ఆదారపడి ఉన్నాయి. పాత కాలం నాటి మగ్గాలతో కుస్తీపడీ నేసిన దుస్తులకు ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ లేకుండ పోయింది. ఇంకా బతుకమ్మ చీరల ఆర్డరు రాకపోవడంతో దిక్కుచోచని స్థితిలో నేత కుటుంబాలున్నాయి. తిరిగి పాత పరిస్థితులు పునరావృతం అయ్యే దుస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. నేత కార్మికులకు ఉపాధి కోసం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే సిరిసిల్లలో ఆందోళనలను కార్మిక సంఘాల ఆద్వర్యంలో చేపట్టారు. చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి నేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. కార్మికులకు పని కల్పిస్తామని చెప్పినప్పటికి ఇంకా ఆర్డర్లు రాకపోవడంతో ఇక్కడ పరిశ్రమ స్థంబించిపోయింది. బతుకమ్మ చీరల ఆర్డర్ రాకపోవడంతో దారంతో ముడిపడిన జీవితాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. ఇప్పటికైనా వేలాది నేత కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ ముగ్గురికి ప్రతిష్టాత్మకమే

మొదటి పేజీ తురువాయి..

ఇక మరో జాతీయ పార్టీ భాజాపా అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కూడా దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం వీస్తున్న ఈ తరుణంలో గెలుపే ఏకైక లక్ష్యం అంటున్నారు. ఇక తెలంగాణ ఉద్యమ పార్టీ నిన్నటి వరకు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇమేజ్ పెరగాలంటే తప్పక విజయం సాధించాలని కొప్పుల ఈశ్వర్ తాపత్రయ పడుతున్నారు. మూడు పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా పోరాడుతున్న ఈ త్రిముఖ పోటీలో గెలుపేవరిని వరిస్తుందని ఇక్కడి రాజకీయ విశ్లేషకులు, పరిశీలకులు కూడా ఆసక్తికర్తంగా ఎదురు చూస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం ఈ సారి మూడు పార్టీలకు అత్యంత ముఖ్యమైన గెలుపుగా తయారైంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఈ ఎన్నికలు ఆయన రాజకీయ భవిష్యత్‌కు ఒక సవాలుగా మారిందని పరిశీలకులు భావిస్తున్నారు. జి.వెంకటస్వామి 1989 కంటే ముందు రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర క్యాబినేట్‌లో ఆయన కార్మిక శాఖ లాంటి ముఖ్యమైన మంత్రిగా కొనసాగారు. అలాగే పిసిసి అధ్యక్షులుగా చేసి రాష్ట్రంలో దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం సుమారు 75వేల మంది గుడిసె వాసులకు అండగా నిలిచి గుడిసెల వెంకటస్వామిగా పేరు పొందిన ఆయన పెద్దపల్లి పార్లమెంట్ కోసం ఆరు సార్లు పోటీ చేసి, నాలుగు సార్లు గెలుపొందారు. కేంద్రంలో కూడా అతి కీలకమైన కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. వంశీకృష్ణ తండ్రి డాక్టర్ వివేక్ కూడా రెండు పర్యాయాలు పోటీ చేసి ఒకసారి గెలుపొందారు. ఇంత రాజకీయ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాక మనవడిగా రాజకీయంగా అరంగేట్రం చేస్తున్న వంశీకృష్ణ ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపొందాలని అడుగులు వేస్తున్నారు. అలాగే ప్రస్తుత దశలో పార్టీ తరుపున టికెట్ పొందడం కూడా ఒక సవాల్‌గా పొందడం జరిగింది. భవిష్యత్ అంతా ఎటు చూసిన ఎవరెస్ట్ పర్వతంలా ఉంది. ఆ ఎవరెస్ట్ శిఖరం ఎక్కాలి అంటే ఈ తొలి మెట్టు విజయవంతంగా ఎక్కాలనే పరీక్ష ఉంది. ఇందులో ముందుకు పోవడమే కనిపిస్తుంది. ఈ తొలి మెట్టు హాయిగా సాగాలని వంశీకృష్ణ ముందుకు సాగుతున్నారు. ఇక రెండవ జాతీయ పార్టీలో ఉన్నది భారత దేశంలో ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభంజనం. ఈ ప్రభంజనంలో ఈసారి బయట పడకుంటే ఇక జీవితంలో మరోసారి ఇంత మంచి సువర్ణ అవకాశం ఇక వచ్చేనా అని తనకు తానే ప్రశ్నించుకుంటూ గోమాస జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. 2009లో జరిగిన లాంటి ఉధంతం జరగకుండా ముందు జాగ్రత్తగా ఆయన చాలా ఆచి తూచి అడుగులు వేయాల్సి ఉంటుంది. భాజాపా లాంటి జాతీయ పార్టీలో అనూహ్యంగా లభించిన ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఇంతకు మించిన అవకాశం మరోసారి రాదన్న భయంతో గోమాస శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇక మరోసారి తన రాజకీయ భవిష్యత్‌ను పరీక్షించుకుంటున్న రాష్ట్రంలో నిన్నటి వరకు రెండు వరుస విజయాలలో రాష్ట్ర మంత్రి మండలిలో ఆయన ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి, తొలిసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికల బరిలోకి కొప్పుల ఈశ్వర్ దిగారు. 2004 నుంచి జరిగిన అయిదారు శాసన సభ ఎన్నికల్లో వరుస విజయాలతో వెనకడుగు వేయని కొప్పుల ఈశ్వర రాజకీయ జీవితానికి ఒక పరీక్షలా తయారైంది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గాలలో పాపులారిటీ ఉన్న తనకు ఈ ఎన్నికలలో వచ్చే ఫలితం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి కూడా ప్రతిష్టాత్మకంగా తయారైంది. వరుస విజయాలతో తెలంగాణ రాష్ట్రంలో ఇక మాకు ఎదురే లేరన్న అంఛనాలతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రస్తుతం ఒక రకమైన రాజకీయ సంక్షోభంలో ఉన్నారని భావిస్తున్న తరుణంలో కొప్పుల ఈశ్వర్ గెలుపు బిఆర్ఎస్ పార్టీ ఉనికికే ఊపిరి పోసే విధంగా తయారైందని ప్రముఖులు భావిస్తున్నారు. పెద్దపల్లి లాంటి నియోజక వర్గం నుంచి కొప్పుల ఈశ్వర్ లాంటి తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వయంగా గ్రామ గ్రామంలో తిరుగుతూ, ఒక సింగరేణి కార్మికునిగా బొగ్గు గనులు తిరుగుతూ కార్మికులను స్వయంగా కలిసి ఒకసారి పార్లమెంట్‌లో సింగరేణి కార్మికుని వాయిస్ వినిపించే అవకాశం కల్పించమని కార్మికులను కోరుతున్న మాట చాలా పరిణామం కలిగి ఉంటుందని కూడా ఈ ప్రాంతంలోని రాజకీయ ప్రముఖులు భావిస్తున్నారు. ఈ సారి ఎన్నిక బిఆర్ఎస్ పార్టీకి కూడా ప్రతిష్టాత్మకంగా తయారైందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. ఏదేమైనా ఈ సారి జరిగే పెద్దపల్లి పార్లమెట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ గెలుస్తుందని సామాన్య ప్రజలలో కూడా ఆసక్తికరంగా తయారైంది.





## తెలంగాణ ప్రజలందరికి హెల్త్ ప్రొఫైల్ కార్డులు



మొదటి పేజీ తురువాయి..

ఈ హెల్త్ ప్రొఫైల్ ఆధారంగా వ్యక్తి పేరును ఆదార్‌కార్డును నమోదు చేయగానే అతనికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్‌తో పాటు వైద్యసేవల వివరాలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఏ వైద్యున్ని సంప్రపదించినా ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని చికిత్స అందించే అవకాశం ఉంటుందన్నారు.

## హోలీ వేడుకల్లో బండి సంజయ్

మొదటి పేజీ తురువాయి..

దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చచిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారులు, స్కూల్ విద్యార్థుల్లో హోలీ వేడుకల్లో మునిగితేలారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులకు సైతం రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హిందూ బంధువులందరికీ హోలీ పర్వదిన శుభాకాంటలు తెలిపారు. హిందూ ధర్మంలో ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందన్నారు. రంగు రంగులతో జరుపుకునే ఈ హోలీ పండుగ పిల్లలు, పెద్దలు సహా ప్రతి ఒక్కరి జీవితం సుఖ సంతోషాలతో రంగుల మయం కావాలని, కొత్త ఆనందాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

**ఇసుక మేటల మాటున ఇసుక అక్రమ రవాణా**
**అర్ధరాత్రి వేళల్లో హైదరాబాద్‌కు తరలింపు**
**ఇసుక లారీ మానేరులో దిగబడటంతో బయట పడ్డ బాగోతం**
**మూడు లారీలు, జెసిబి సీజ్**

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఓడేడు సమీపంలోని మానేరులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను, ఒక జెసిబిని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. గత సంవత్సరం మానేరు పొంగి పొర్లడంతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు పెట్టింది. దీంతో రైతుల పొలంలో ఇసుక మేటలను తీసేందుకు కొంత మంది దళారులు మైనింగ్ అధికారుల అనుమతులు తీసుకొని ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఇసుక మేటల మాటున రాత్రి వేళల్లో మానేరు ఒడ్డున రైతుల పొలాల్లో మేటలు ఉండగా, ఇదే అదునుగా భావించిన కొంత మంది దళారులు మానేరులో ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత నాలుగు నెలల నుంచి ఇదే తంతు జరుగుతున్నప్పటికీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించారు. అయితే ఆదివారం రాత్రి ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ మానేరులో దిగబడటంతో అది గమనించి కొంత మంది ముత్తారం ఎస్ఐకి సమాచారం



అందించగా, ఆయన సిబ్బందితో మానేరు వద్దకు వచ్చి వారిని మందలించారు. అనంతరం మైనింగ్, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా, అధికారులు అక్కడికి చేరుకున్నారు. అధికారుల సమక్షంతో అక్కడే ఉన్న మూడు లారీలు, జెసిబిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న లారీ, జెసిబి డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూదన్ రావు చెప్పారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా హోళీ పండుగ సంబరాలు



శంకరపట్నం, ప్రభాత వార్త:

ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు మనం హోళీ పండుగను జరుపుకుంటాం. హోళీ పండుగను హోలికాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. శంకరపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు రంగులు పూసుకుంటూ ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం జీవితాల్లో సంతోషాన్ని నింపడం. కేవలం రంగులతో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని కెమికల్ రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో హోళీని సెలెబ్రేట్ చేసుకున్నారు. కాగా దేవసేన గ్రూప్ ఆధ్వర్యంలో హోళీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలందరూ ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని చాలా మంది సెల్ఫీస్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె కనుకమ్మ, స్వరూప, రాధ, మహేశ్వరి, లక్ష్మి, శారద, హైమ, మమత, లత, జ్యోతి, మహిళలందరూ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లాప్రజలకు అధికారులకు సిబ్బందికి హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోళీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హోళీ పండుగ ప్రజలందరి జీవితాలలోసంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. హోళీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని, హోళీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీమ్‌రావు, ఎఎస్‌పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్ డిఎస్పీలు రఘుచందర్, ఉమామహేశ్వర్‌రావు, రవీంద్ర ‌కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్సైలు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోళీ సంబరాలు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ నివాసంలో, అలాగే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో కలిసిన జగిత్యాల రూరల్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోళీ సంబరాలు చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో హోళీ సంబరాలు



కొడిమ్యాల, ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలో హోళీ పండుగ పురస్కరించుకొని సోమవారం యువకులు చిన్నారులు రంగులు చల్లుకుంటూ డిజె వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. సంస్కృతిని సంప్రదాయాలను కొనసాగిస్తూ హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంబరాలలో ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, యూత్ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ మాజీ సర్పంచ్ జోగినిపల్లి సత్యనారాయణరావు తల్లి ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు నానమ్మ లక్ష్మిబాయి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే దంపతులు డా. సంజయ్ కుమార్, రాధిక. వెంట వైస్‌ఎంపిపి రాజేంద్రప్రసాద్, నాయకులు మంచాల కృష్ణ, హరి కిషన్‌రావు, తదితరులు ఉన్నారు. అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జితేందర్‌రావు అత్తమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్‌లో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌రాధిక దంపతులు. వెంట వైస్‌ఎంపిపి రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

## న్యాయ శాస్త్రంలో అనన్యకు 8 బంగారు పతకాలు




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్‌కు చెందిన కూర్మచలం అనన్య న్యాయశాస్త్రంలో 8 బంగారు పతకాలను సాధించింది. ఈ మేరకు ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి ప్రియదర్శిని చేతుల మీదుగా న్యాయశాస్త్ర డిగ్రీ పట్టాతో పాటు 8 బంగారు పతకాలను అనన్య అందుకుంది. ఉస్మానియా యూనివర్సిటి పరిధిలోని ఆంధ్ర మహిళా సభలా కళాశాలలో 2020-23 వరకు బ్యాచిలర్ ఆఫ్ లా కోర్సు పూర్తి చేసింది. ఈ మేరకు న్యాయ శాస్త్రంలోని లేబర్ లా కానిస్టిట్యూషనల్ లా అడ్మినిస్ట్రేటివ్ లా ఫ్యామిలా, లా ఆఫ్ జూరిస్ప్రిడెన్స్ విభాగాలతో పాటు ఎల్ఎల్బీఫస్ట్ ఇయర్, ఎల్ఎల్బి సెకండ్ ఇయర్, 2020-2023 బ్యాచ్‌లో అత్యుత్తమ విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు కళాశాల యాజమాన్యం 8 బంగారు పతకాలతో సత్కరించింది. అనన్య తండ్రి కూర్మచలం వేణుమాధవ్ జగిత్యాల జిల్లా కోర్టులో సీనియర్ న్యాయ వాది కాగా, తల్లి పుష్పలత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, అనన్య భర్త గొసెపట్ల అజయ్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ, న్యాయశాస్త్రంలో అత్యుత్తమ స్థాయికి ఎదిగేందుకు సామాన్యుడికి సత్వర న్యాయం కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. అనన్యకు బంగారు పతకాలు రావడం పట్ల లక్ష్మిపూర్ వాసులతో పాటు జగిత్యాల కోర్టు న్యాయవాదులు, హర్షం వ్యక్తం చేసారు.

## తక్కళ్లపల్లి గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షునిగా వెంకటేష్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



తక్కళ్లపల్లి గ్రామ అంబేద్కర్ సంఘ నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా మేసు వెంకటేష్(ఎంబిఎ)ను ఉపాధ్యాక్షులుగా వడ్లూరి వంశీని ఎన్నుకోవడం జరిగింది.

## నంది పుష్కర వేడుకల్లో జగిత్యాల కళాకారులు




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

భారత్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన శివరాత్రి స్వర్ణ నంది పురస్కారం వేడుకలు ఎంతో గొప్పగా నిర్వహించడం జరిగింది. జగిత్యాల మేదిని లలిత కాలక్షేత్రం వారు నృత్య ప్రదర్శనకు గాను గురువులు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్‌కుమార్‌కు, వారి శిష్యులకు భారత్ ఆర్ట్స్ అకాడమీ అధినేత్రి లలితరావు, ప్రముఖ నాట్య కళాకారిణి టివి సీరియల్ ఫెమ్ జ్యోతిరెడ్డి, ఆధ్యాత్మిక గురువు దైవజ్ఞ శర్మ, స్వర్ణ నందులను అందజేశారు. దీనికి మేదిని లలిత కళాక్షేత్రం అధ్యక్షులు మేదిని భుజంగ రావు, పిల్లలు తల్లిదండ్రులు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్‌కుమార్‌ను వారి శిష్యులను అభినందనలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన హోలీ సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పాల్గున శుద్ధ, కాముని పౌర్ణిమ, హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీసాయిబాబా, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మహిళలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం, పద్మశాలీ సంఘంలో పోపా సంఘం, రైల్వే వాకర్స్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి పిల్లలు, కాలనీవాసులు కాలనీల కూడళ్ల వద్ద కామదహనం చేశారు. పట్టణంలో పిల్లలు, పెద్దలు ఆనందోత్సవాలు, కేరింతల నడుమ రంగులను చల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఏడు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకోగా పుడమి తల్లి రంగుల గంగతో తడిచి ముద్దయింది. చలికాలం పోయి వేసవి కాలం ప్రారంభమై వసంత ఋతువుకి ఆహ్వానం పలికే ఈ హోలీ పండుగను యువకులు పట్టణమంతా తిరుగుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు యువజన సంఘాల సభ్యులు, ఆర్యవైశ్య, పోపా సంఘం సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : పట్టణంలో పలు యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రెస్‌క్లబ్



ఆధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ హోలీ వేడుకల్లో రాజకీయ నాయకులతో పాటూ అధికారులు పాల్గొని రంగులు చల్లుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి యువకుని మృతి

**రాయికల్, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన జిల్లాల నవీన్ (28) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు అనే వ్యక్తి మలవిసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి ఎస్సారెస్పీ కెనాల్ పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జిల్లాల నవీన్ అనే యువకుడు మానసిక, శారీరక వైకల్యం గల వ్యక్తియని గత కొంతకాలంలో ప్రతి ఆదివారం చర్చికి వెళ్తున్నాడని, ఈ నెల 24న సైతం ఉదయం 10గంటలకు కుమ్మరిపల్లి శివారులోని చర్చి వెళ్లి రాత్రైన తిరిగి రాకపోవడంతో వెతుకగా రాత్రి 8.30గంటల సమయంలో కెనాల్‌లో పడి మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు చర్చి వెళ్లి కెనాల్ ప్రాంతంలో మలవిరస్జన కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడని, మృతుని అన్న సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆదర్శనగర్‌లోని శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్చకులు సముద్రాల శ్రీరామమాచార్యుల వైధిక నిర్వాహణలో మూర్తి మంత్ర హవనం, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి రథోత్సవం ఆలయం నుండి నందీచౌరస్తా మీదుగా ఆలయానికి చేరుకోగా భక్తుల కోలాటాలు, చిన్నారుల కేరింతల మధ్య పండుగగా సాగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్-సుభద్ర, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనచారి, శ్రీనివాసాచార్యులు, శివకుమారాచార్యులు, మాధవచార్యులు, శ్రీకాంతాచార్యులు, చౌటుకూరి అంజయ్యగౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య, చందు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## విధులు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

**రాయికల్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస ్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆస ్పత్రి సిబ్బంది, డ్యూటీ డాక్టర్‌ను బెదిరించిన నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పట్టణానికి చెందిన సూర్య, కిరణ్, అభి, సన్నీలతో మరికొందరు మధ్యాహ ్న సమయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దుర్భాశలాడి, బూతులు తిట్టి బెదిరింపులకు పాల్పడగా, డాక్టర్ ఫిర్యాదు మేరకు కేసులు నమోదయ్యాయి.

## మత సామ్రస్యానికి ప్రతీక హోలీ



**మెటుపల్లి అర్బన్, మార్చి 24, ప్రభాతవార్త:**

హోలీ పండుగ సందర్భంగా మత సామ్రాస్యానికి ప్రతికగా హోలీ పండుగ ఘనంగా జరుపుకోవడమైనది ప్రజలందరూ సుఖసంతోషాలతో హోలీ పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు, ప్రజలందరూ సహజ సిద్ధమైన రంగులతో హోలీ పండుగ జరుపుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విలేకరులు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్

**తంగళ్ళపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:-**

తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలోని జిల్లా సాయుద దళ కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ సంబరాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డిలు పాల్గొన్నారు. అన్ని రకాల రంగులతో చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను వైభవంగా జరుపుకున్నారు. డీజే పాటలతో జిల్లా సాయుధ కేంద్రంలో పోలీస్ బలగాలతో నృత్యాలు చేస్తూ ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

**హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ పడగల మానస**

హోలీ పండుగను పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా అనిన గ్రామల్లో ఆదివారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ప్రేమానురాగాలతో ఆటపాటలతో నృత్యాలు చేస్తూ పండుగను వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రలో జరిగిన హోలీ వేడుకల్లో ఎంపీపీ పడగల మానస పాల్గొని మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# కోరుట్ల వార్త

## సెప్టిక్ ట్యాంక్ యాజమానులతో సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త**

మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారు తప్పనిసరిగా మున్సిపల్ లైసెన్స్‌లు తీసుకోవాలని, వారి సేకరించిన సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను ఏసుకొనిగుట్ట ప్రాంతంలోని ఎఫ్ఎస్‌టీపీ నందు మాత్రమే వేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేసినట్లయితే జరిమానాలు విధిస్తామన్నారు. అనంతరం సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను తప్పనిసరిగా ఎఫ్ఎస్‌టీపీ నందు వేయాలన్న నిబంధనలను ఉల్లఘించి నాగయ్య సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ ్స, సెప్టిక్ టా ్యంక్ వ్యర్థాలను కోరుట్ల శివారులోని కల్లూర్‌రోడ్‌లో వేశారు. విషయం తెలిసిన మున్సిపల్ అధికారులు అక్కడకు వెళ్లి వారికి రూ. 5వేల జరిమానా విధించి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జె.రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలోని శ్రీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని బస్టాండ్‌లో శ్రీసాయి న్యూలైఫ్ ఆస ్పత్రి డాక్టర్ రమేష్, డాక్టర్ జ్యోత్స్నలు ప్రయాణీకుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వైద్యులు రమేష్, జ్యోత్స్నలతో పాటూ మేనేజర్ ప్రమీలలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్గో ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రమేష్, ఆస ్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా హోలీ సంబరాలు

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంట్లో హోలీ వేడుకలు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఇంట్లో సోమవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, టీచర్లు, యువకులు, కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనకు హోలీ సందర్భంగా రంగులు పూశారు. కప్పు హరీష్, టీవి సూర్యం, దయాల శంకర్, గౌతంరెడ్డి, గోపు రాజేష్, టీచర్ యూనియన్ నాయకులు ఓడినాల రాజశేఖర్, అశోక్ రావు, డాక్టర్ శశికాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీకి రంగులు చల్లి హోలి పండుగను జరుపుతున్నారు. జిల్లా, పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో సిఐ ,ఎస్సైలు హోలీ వేడుకల్ని సంతోషంగా జరుపుకున్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మహిళలతో కలిసి రంగులు చల్లుకున్నారు. పిఆర్టీయు నాయకుల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. అమర్నాథ్‌రెడ్డి, ఆనందరావులు ఇతర టీచర్లు పాల్గొన్నారు. తెలంగాణ ఆల్‌సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఒకరిపై రంగులు చల్లి హోలీ వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలో ప్రజలు, యువకులు, మహిళలు సోమవారం హోలీ పండుగను పురస్కరించుకొని వీధుల్లో తిరుగుతూ ఫ్రెండ్స్ రంగులు చల్లుకుని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నమన్నారు. అనంతరం



సహజ రంగులతో ప్రతి హోలీ పండుగ జరుపుకుంటూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేషన్ అధ్యక్షులు పి. హన్మంత్‌రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, వెలుముల ప్రకాష్ రావు, అశోక్ రావు, పాతికేయలు రాజ్‌కుమార్, రాజలింగం, సతీష్, వంగల అమర్, కరుణ, మాదేశి శిరీషా, విజయలక్ష్మి, హనుమల్ల లావణ్య, బొడ్డు వనిత, తాటిపర్తి అష్టారెడ్డి, నాయకులు కొండాపూర్ యాకూబ్, హుస్సేన్, తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కొడిమ్యాల, భీమారం

## జగిత్యాల జిల్లా ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో పేట భాస్కర్‌కు ఘన సన్మానం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డు పొందిన సామాజిక ఉద్యమనేత తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి ఉద్యమనేత తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్‌ను జగిత్యాల ప్రజాసంఘాల జెఏసి నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెఏసి కార్యాలయంలో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయసింగ్ రాథోడ్, ప్రజాసంఘాల జెఏసి జగిత్యాల జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్‌ను ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేట బాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీనవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటి వరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడుతూ డాక్టరేట్ అవార్డు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చెన్న విశ్వనాథం, వడాల జలేందర్‌రెడ్డి, పిట్టల నారాయణ, ఎస్. రాజయ్య, చిర్ర చందు, శనిగారపు రాజేష్, జాగర్ల రాజయ్య, కల్లెడ గంగారెడ్డి, చిట్యాల అన్వేష్, సునీల్, గంగారాంలతో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మ పుష్కరిణిలో ఉగ్ర నృసింహుడి తెప్పోత్సవం

**క్షేత్రంలో భక్తుల సందడి**

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహమూర్తి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ ఉగ్ర నరసింహస్వామి తెప్పోత్సవం, డోలోత్సవ కార్యక్రమాల్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వేలాది మంది భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి రావడంతో క్షేత్రమంతా భక్తుల సందడితో కనిపించింది. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేళలో దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై శ్రీఉగ్ర నరసింహుడి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం



పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మంగళ వాయిద్యాలతో స్వామివారిని కోనేరు వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. తెప్పోత్సవంలో భాగంగా స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా అంతకుముందే వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం కోనేరులోకి చేరుకోగా కోనేరు ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. కోనేరులో స్వామివారు ప్రదక్షణ చేస్తుండగా భక్తులు స్వామివారి వెంట ప్రదక్షణ దర్శించుకున్నారు. డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరు పైన గల మండపంలో ఏర్పాటు చేసిన ఊయలపై ఆశీనులను చేశారు. అనంతరం అర్చకులు, వేద పండితులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా క్యూలైన్ల ద్వారా భక్తులు మండపంపైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హోలీ సంబరాలు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యాయులు సోమవారం జిల్లా కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులను మిత్రులను కలిసి ఓల్డ్ హైస్కూల్ తహశీల్ చౌరస్తాలో రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ రంగులవలె అందరి జీవితాలు రంగుల మయం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తపస్ నాయకులు అయిల్నేని నరేంద్ర్‌రావు, ఒడ్నాల రాజశేఖర్, బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రఘునందన్, రమేష్, రజనీకాంత్, గంగాధర్, మునీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా టిఎన్జీవోల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హోళి సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ఉద్యోగులకు, ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో రంగులమయంతో వెల్లివిరి సాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు రవీందర్, రాజేందర్, రాజేశం, భూవనేశ్వర్, సుగుణాకర్, మధుకర్, రాజేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మండలంలో హోళీ సంబరాలు యువకులు, చిన్నారులు, యువతులు హోళీ వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల లో సోమవారం హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. కేరింతలు, ఆనందోత్సవాలు మధ్య అన్ని వర్గాల ప్రజలు హోళీ పండుగను జరుపు కున్నారు. మండల కేంద్రంలో ప్రతివీధిలో హోళీ పండుగ కనువిందు చేశాయి. చిన్నారులు, యువతి, యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. చిన్నా పెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ సంబరాల్లో మాజీ ఉపసర్పంచ్ మారం శేఖర్, బొల్లం రమేష్, వాడ వెంకటరమణ, చౌటపల్లి తిరుపతి, గురిజెల బుచ్చిరెడ్డి, ద్యాగల చందు, శ్రీకొటి నీలకంఠం, బోజనపు శ్రీనివాస్, అంకం సతీష్, ఎనుగందుల సాయి, అంకం భూమయ్య, లింబాద్రి, వీరస్వామి, చౌటపల్లి రఘు, హర్షిత్, ఎనగందుల శ్రీనివాస్, మల్లేష్‌లు హోళీ వేడుకల్లో పాల్గొని ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో హోళీ సంబరాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

హోళీ పండుగ సందర్భంగా స్థానిక కమల నిలయంలో డా. భోగ శ్రావణి నివాసంలో ఘనంగా హోళీ పండుగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 500 సంవత్సరాల తరువాత అయోధ్యలో బాల రాముడు హోళీ ఆడుతున్న తరుణంలో ఇందుకు కారకులు భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి రంగులతో మహిళా మోర్చా ఆధ్వర్యంలో హోళీ సంబరాలు జరుపుకోవడం జరిగింది. జగిత్యాల పట్టణానికి చెందిన వార్డ్స్ సభ్యులు వివిధ కుల సంఘాలు సభ్యులు, యువకులు, హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగ శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు.

## పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ఆనందరావు ఆధ్వర్యంలో పిఆర్టీయుటిఎస్ జిల్లా కార్యాలయం వద్ద హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని వేడుకలు జరుపుకున్నారు. కొంగొత్త రంగులతో కొత్త జీవితం గడపాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవిఎన్ రాజు, రవికుమార్, దుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, ప్రసాద్, రాజగోపాల్, అనిల్‌రావు, రాజు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, రాజశేఖర్, జిల్లా ఉపాధ్యాక్షులు భూపాల్‌రావు, శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, మండల బాధ్యులు బొమ్మకంటి శ్రీనివాస్, రత్నాకర్‌రావు, రాజేంధర్‌రెడ్డి, శ్యాంసుందర్, నవీన్‌కుమార్, గంగారెడ్డి, విజయ్, వేణుగోపాల్, గంగయ్య, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పదవికి బలపరీక్ష

**- ఈనెల 28న అధ్యక్ష పదవికి**

**- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లో**

**కొనసాగుతున్న ఉత్కంఠ**



*మల్హర్‌రావు, మార్చి 25, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై ఇటీవల పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం తీర్మానాలపై చర్చలో భాగంగా నేడు (మంగళవారం) ఉదయం 11 గంటలకు వైస్ చైర్మన్ పదవికి బల నిరూపణ నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా చైర్మన్ పదవికి ఈ నెల 28న బలపరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి శైలజ తెలిపారు. సంఘంలో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా అనారోగ్యంతో ఒక సభ్యుడు మృతి చెందాడు. మిగిలిన 12 మంది సభ్యులలో అవిశ్వాసం నెగ్గడానికి 9 మంది సభ్యుల మద్దతు అవసరం ఉండగా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు ఇప్పటికే క్యాంపుకు వెళ్ళగా, ఎవరు ఎవరికి మద్దతిస్తారు తెలియని అయోమయంలో ప్రస్తుత పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు ఇటీవల పార్టీకి రాజీనామా చేసి మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాగ్రేస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆయనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నేడు బలపరీక్ష జరుగనున్న నేపథ్యంలో సంఘం కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నన్నట్లు తెలిపారు.

## కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతం

**ఆలయంలో పూజలు నిర్వహించిన జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు**

*గణపురం, మార్చి 25, ప్రభాతవార్త*



కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు అన్నారు. సోమవారం సాయంత్రం ఆలయాన్ని సందర్శించిన వారికి ఆలయ అర్చకులు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం డాక్టర్ల బృందం ఆలయంలో ఉన్నటువంటి కాకతీయులు శిల్ప సంపదను పరిశీలించి ఎంతో అద్భుతంగా ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉందని వారు అన్నారు. అనంతరం వారు ఆలయంలో ఉన్నటువంటి గోశాలను సందర్శించి ఎంతో సంతోషించారు. ప్రధాన ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా గోదావరి నది హారతి

*కాళేశ్వరం, మార్చి 25, ప్రభాతవార్త*



దేవదాయ ధర్మాదయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నది వద్ద ప్రతినెల పౌర్ణమి రోజున గోదావరి నది హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాస్థానం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి ఆలయ ప్రధాన అర్చకులు త్రిపూరారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చక స్వాములు గోదావరి నది హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మణుగూరు లయన్స్‌కు అవార్డులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*

మణుగూరు లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట పండింది. ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన రీజియన్ మీట్‌లో 11 క్లబ్‌లలో మణుగూరు లయన్స్ క్లబ్‌కు బెస్ట్ సర్వీస్ క్లబ్‌గా, ఉత్తమ రీజియన్ ప్రసిడెంట్ అవార్డు గాజుల పూర్ణచందర్‌రావు అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ రీజియన్ సెక్రటరీగా మీరా హుస్సేన్, బెస్ట్ సపోర్టు చార్టర్డ్ ప్రసిడెంట్‌గా పిల్లారిశెట్టి హరిబాబు, సెంకడ్ ట్రెజరర్‌గా అడబాల నాగేశ్వరరావులకు అవార్డులు లభించినట్లు మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు సోమవారం తెలిపారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ కోదండరామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తొలుత వేదపండితులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఇంటర్ విద్యార్ధి ఆత్మహత్య

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*



ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షలకు అనారోగ్య కారణాలతో హాజరు కాకపోయిన నేపథ్య ంలో మనస్థాపానికి గురైన విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మణుగూరు మండల పరిధిలోని సమితి సింగారం గ్రామానికి చెందిన యాప శ్రావన్‌కుమార్(16) ఇంటర్ పరీక్షల్లో గైర్హాజరు కారణంగా మనస్థాపంతో ఇంట్లో తల్లి లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నివాసం ఉంటున్న యాప శ్రావన్‌కుమార్(16) ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం తన గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రావన్ ఉరివేసుకున్న సమయంలో అతడి సోదరుడు, అమ్మమ్మ ఇంట్లో ఉన్నప్పటికీ సమయానికి గుర్తించలేకపోయారు. గడి తలుపులు వేసి ఉండటంతో శ్రావన్‌ను తలుపులు తీయాలని కొట్టినప్పటికీ స్పదించకపోవడంతో చుట్టుపక్కల వారి పిలువగా తలుపుతు తెరిచే సమయానికి శ్రావన్ మృతదేహమై కనిపించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## కోటగుళ్ళ గణపేశ్వరునికి మోదుగుపూలతో ప్రత్యేక అలంకరణ

*గణపురం, మార్చి 25, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి హోలీ పర్వదిన సందర్బంగా మోదుగు పూలతో ఆలయ పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. గత 12 సంవత్సరాలుగా హోలీ పండుగ సందర్బంగా స్వామివారిని మోదుగు పూలతో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. హోలీ పర్వదినం సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## కోటగుళ్ళు గోశాలకు దానా బస్తాలను అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులు



*గణపురం, మార్చి 25, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు అమెరికా కాలిఫోర్నియాలో ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్ప చౌదరి ఎన్ఆర్ఐ దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్బంగా వారికి ఆలయ అర్చకులు నరేష్ శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్తప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేశిన రామకృష్ణ, శిల్ప చౌదరి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ఘనంగా హోలీ సంబురాలు

*గణపురం, మార్చి 25, ప్రభాతవార్త*

గణపురం మండలలో హోలీ వేడుకలను యువతీ, యువకులు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ఉదయం గ్రామంలోని ప్రతి వీధులలో చిన్న, పెద్ద అనేభేదం లేకుండా వివిధ రకాల రంగులలో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై మచ్చ సాంబమూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి హోలీ వేడులను నిర్వహించుకున్నారు. పాఠశాలకు సెలవు దినం కావడంతో పండుగ వాతావరణం నెలకొంది.



# ఘనంగా హోలీ వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం హోలీ పండుగ వేడుకలను మండల ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు హోలీ వేడుకల్లో పాల్గొని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



## నీలం వసుంధ మెమోరియల్ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలు

**ప్రభాతవార్త- సుబేదారి:**



హనుమకొండలోని జెఎన్ఎస్ గ్రౌండ్లో ఆదివారం నీలం వసుంధర మెమోరియల్ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 14 జట్లు పాల్గొన్నాయి. ఈ క్రీడోత్సవాలను తిలకించేందుకు బాల్‌బ్యాట్మెంటన్ క్రీడాకారులు క్రీడాభిమానులు జేఎన్ఎస్ గ్రౌండ్స్‌కి తరళివచ్చారు. ఈ క్రీడోత్సవాలలో 14 జట్లు అత్యుత్తమ ప్రతిభను కనబరిచాయి. ఈ క్రీడోత్సవాలలో భాగంగా సాయంత్రం ఆరు గంటలకి ఫెడ్ లైట్స్‌లో సెమీఫైనల్స్ మ్యాచ్‌లను జరిపారు. ఫైనల్స్‌లో వరంగల్ యంగ్‌స్టార్ జట్టు, వరంగల్ ఏకశిల జట్లు పాల్గొని హోరహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో చివరికి యంగ్ స్టార్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరి బీ.వీరన్న, ప్రసాద్‌రావు, కట్టస్వామి, కొమురారెడ్డి, రవీందర్, అయోధ్య, ఈశ్వర్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేట్, నరేందర్, టోర్నమెంట్, ఆర్గనైజేషన్, కన్వీనర్ ప్రకాష్, భద్రయ్య, చిట్టిరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జేఎన్‌యూ విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం పట్ల హర్షం

### -ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
ఢిల్లీ జవహార్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయదుందిబి మోగించిందని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని ఓడించి తమ సత్తా చాటింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘన విజయం సాధించిందన్నారు. ఢిల్లీ జేఎన్‌యూ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడం సంతోషకరమన్నారు. ఈ విజయం మతోన్మాద శక్తులకు స్థానం లేదని సంకేతమించ్చిందన్నారు. రానున్న కాలంలో మతోన్మాద శక్తుల ఆగడాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.




## టెట్ ధరఖాస్తు ఫీజును తగ్గించాలి

**పరకాల, మార్చి 25, ప్రభాతవార్త**



టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునిల్‌కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టెట్ దరఖాస్తు ఫీజు ఒక పేపర్‌కు 300 రూపాయలు రెండు పేపర్లకు 400 రూపాయల ఫిజు ఉండేదన్నారు. దీంతో పాటు ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు ఫీజులో రాయితీ ఉండేదని కానీ ప్రస్తుత టెట్ నోటిఫికేషన్‌లో వికలాంగులకు ఫీజులో రాయితీ ఉండేదని, కానీ ప్రస్తుత టెట్ నోటిఫికేషన్‌లో ఒక పేపర్‌కు వెయ్యి రూపాయలు, రెండు పేపర్లకు 2000 రూపాయలు పేర్కొన్నారన్నారు. ఐదు రెట్లు ఫీజు పెంచడం వలన టెట్ రాసే అభ్యర్థులపై పెనుభారం పడుతుందన్నారు. నోటిఫికేషన్‌లో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు ఎలాంటి రాయితీ ఇవ్వకపోవడం కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని తెలిపారు. టెట్ అనేది సంవత్సరాల తరువాత వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ కాదని సంవత్సరానికి రెండు సార్లు (ఎన్‌సిటీ ఈ నిబంధన ప్రకారం) నిర్వహించే అర్హత పరీక్ష కాబట్టి అర్హత సాధించిన అభ్యర్థులతో పాటు అర్హత సాధించిన అభ్యర్థులు కూడా ఎక్కువ మార్కులు పొందడం కోసం మరల రాస్తుంటారని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు దరఖాస్తు ఫీజు ఉండేదని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమాంతం ఫీజులు పెంచడం సమంజసం కాదని బడుగు, బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులు ఎక్కువగా రాసే టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలనీ, తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరమ్ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## హోలీ సంబరాల్లో కార్మికులు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో భవన నిర్మాన కార్మికులు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. సోమవారం ముత్యం కన్స్ట్రక్షన్స్ అధినేత ముత్యం కన్స్ట్రక్షన్స్ అధినేత ముత్యం అశోక్ ఆధ్వర్యంలో కార్పెంటర్ కార్మికులు, పెయింటర్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఆకర్షణ రంగులతో చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య సీనియర్ నాయకులు అప్పని బిక్షపతి, యువ నాయకులు డాక్టర్ ఎదలాపురం తిరుపతి, ధర్నా శ్రీనివాస్, ప్రియా, మిల్క్ డీలర్ మాడుగుల సిద్ధు, మాచర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

**చర్ల ప్రభాతవార్త:**
శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. చర్ల మండలం దేవనగరం గ్రామంలో దేవనగరం గ్రామంలో వెలసియున శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ కిమటీ సభ్యులు నిర్వహించారు. వెల సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణం గోవింద నామాలతో దేవనగరం గ్రామం మారు మోగింది.

రాజన్న **సిరిసిల్ల వార్త**

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## సెంటర్ లో హోలీ సంబరాలు

**రామగిరి-ప్రభాతవార్త**
మండలంలోని సెంటినరి కాలనీలో చిన్నాపెద్దా తేడా లేకుండా కులమతాలకతీతంగా హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. స్నేహపూర్వకంగా రంగులు చల్లుకోని, జీవితంలో సఖసంతోషాలతో పాటు జీవితమంతా కలర్‌ఫుల్ గా ఉండాలని ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి సభ్యులు గంట వెంకటరమణా రెడ్డి అన్నారు. మొలుమూరి శ్రీనివాస్, శ్రీధర్, సమ్మయ్య, శివసంతోష్, సతీష్, శంకర్ తదితరులు హోలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :**
హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ అనురాధ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి వందలాదిమంది తరలివచ్చి ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులకు కార్యకర్తలు, నాయకులు అభిమానంతో రంగులు పూస్తూ హోలీ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, డిసిసి కార్యదర్శి గస్కంటి సంపత్, మర్రి ఓదెలు, వాళ్ల అంజిరావు, శ్రీనివాస్, ఎడ్ల శ్రీధర్, జడల రమేష్, ముక్కెర సతీస్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణం

**రుద్రంగి, మార్చి 24, ప్రభాతవార్త:-**



రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణంలో ప్రభుత్వ విప్, నాయకులు, భక్తులు, ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణం, జాతర మహోత్సవం గంగపుత్ర సంఘం ఆద్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంకు ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. అర్చకులు ఉదయం నుంచి పూజలు, హోమంలాంటి కార్యక్రమాలు జరిపించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. గంగపుత్ర సంఘం సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారని వారికోసం అన్నదానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తర్రె మనోహర్, బైరి గంగమల్లయ్య, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, గంగాధర్, లింగం, గంగపుత్ర సంఘం సభ్యులతో పాటు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కూరగాయల మార్కెట్‌కు గ్రహణం

- కట్టారు పక్కన పెట్టారు
- రూ. 2.7 కోట్లతో నిర్మాణం
- ఏడాది కాలంగా నిరుపయోగంగా కూరగాయల మార్కెట్
- టెండర్లు పిలిచిన రాని వ్యాపారులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోఉండాలని మంచి ఉద్దేశ్యంతో నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయంకు గ్రహణం పట్టుకున్నట్లు ఉంది. 2.7 కోట్లతో నిర్మించినా ఏడాది కాలంగా ఖాళీగానే ఉంటుంది. ప్రత్యామ్నాయ అవసరాల కోసమైనా ఉపయోగించకపోవడంతో పడావుగా తయారవుతుంది. వేములవాడ ఎంతో అభివృద్ధి చెందిన కూరగాయల మార్కెట్ ఎక్కడ స్థిరంగా లేదు. గత ప్రభుత్వ హయాంలోనే మార్కెట్ యార్డ్‌లో 30లక్షలు వెచ్చించి కూరగాయల మార్కెట్ కోసం రేకుల షెడ్ వేశారు. అక్కడ రైతులు కొద్ది రోజులు కూరగాయలను అమ్మి మళ్లీ కరోనా నేపథ్యంలో బైపాస్ రోడ్డుకు మార్చారు. అప్పటి నుంచి ఆ షెడ్డు నిరుపయోగంగానే ఉంటుంది. నూతన హంగులతో 2.7 కోట్లతో ఇంటిగ్రేడెట్ మార్కెట్‌ను పట్టణంలోని శ్యామకుంటలో నిర్మించారు. నిర్మాణం పూర్తయి అప్పటి మంత్రితో ప్రారంభించిన అందులో అమ్మకాలు చేసేందుకు వ్యాపారులు ఇష్టపడటం లేదు. దీంతో ఏడాదిగా ఖాళీగానే ఉంటుంది. సకల సదుపాయాలు ఏర్పాటు చేసిన రైతులు అమ్మకాలు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో మున్సిపల్ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచారు. అయినా ఇప్పటి వరకు అమ్మకాలు ప్రారంభం కాలేదు. బైపాస్ రోడ్డు లోనే వ్యాపారులు కూరగాయలు విక్రయిస్తున్నారు. ఇక్కడే మార్కెట్‌కు అనుకూలంగా ఉందని ప్రజలు కూడా కొనుగోలు చేసేందుకు వీలుగా ఉంటుందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. వ్యాపారుల, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండానే కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకుగా ఉన్న మార్కెట్లోకి వెళ్లమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, అక్కడ వ్యాపారాలు కొనసాగవని చెబుతున్నారు. అయితే మార్కెట్ ఖాళీగా ఉండటంతో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడకు కూరగాయల మార్కెట్ కథ మళ్లీ మొదటికే వచ్చిందని అభిప్రాయాలు అయితే వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న మార్కెట్‌లో విక్రయాలు చేపడుతారా... లేకపోతే ఇతర కార్యాలయాలకు ఉపయోగిస్తారా అనే సందిగ్ధతకు అధికారులు తెరదీయాల్సిన అవసరం ఉంది. వేములవాడకు పూర్తి స్థాయి మార్కెట్ కల ఎప్పుడు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.






# అవస్థలు పడుతున్న ప్రయాణికులు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం, కిష్టంపేట, మీర్జంపేట, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాలలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలం ప్రారంభకాకముందే ఎండలు దంచి కొడుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి వంటి జిల్లా కేంద్రాలకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు కానీ బస్సు వచ్చే బస్సు వచ్చే వరకు వేచి ఉండడానికి బస్టాండ్ లేకపోవడంతో చెట్ల కింద దుకాణాదారుల వద్ద నీడకు నిల్చుంటూ నానా ఇబ్బందులకు గురవుతు ప్రయాణం కొనసాగిస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం ఏంటి అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. గంగారం గ్రామంలో బస్ షెల్టర్ కు శిలాఫలకం వేసి సంవత్సరాలు గడుస్తున్న బస్సు షెల్టర్‌కు మోక్షం రావడంలేదని గంగారం గ్రామప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో లక్షలు పెట్టి బస్ షెల్టర్‌ను నిర్మించారు. ఆ షెల్టర్ ఉండడమే కాకుండా ఆ షెల్టర్‌లో సాయంత్రం వేల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఉదయం నుండి బస్ షెల్టర్ బర్ల షెల్టర్‌గా మారుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలనుకుంటున్నారు. బస్సు షెల్టర్ లేక బస్సు వచ్చేంతవరకు వేచి చూడక ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలలో వెళుతున్నారు. అలా వెళ్లడంతో ప్రభుత్వానికి ఆర్థిక నష్టంతో పాటు ప్రయాణికులు ప్రమాదాలు పాలవుతున్నారు. సంబంధిత అధికారులు మండల కేంద్రంలో ఉన్న బస్సు సెంటర్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆయా గ్రామాలలో బస్సు షెల్టర్లను నిర్మించాలని కోరుతున్నారు.



# సెంట్రల్ లైటింగ్ పనుల్లో నిర్లక్ష్యపు నీడలు

- 33 కోట్ల నిధులు కేటాయింపు
- పట్టింపులేని మునిసిపల్ కమిషనర్ప్రజా ప్రతినిధులు
- అర్ధాంతరంగా నిలిచిన డ్రైనేజీ పనులు
- పనులు నిర్మించారు.. పక్కన పెట్టారు

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మున్సిపల్ పాలక వర్గం తీర్మాణం చేసి 33 కోట్ల నిధులను విడుదల చేయగా అభివృద్ధి పనులు చెపట్టిన అది కొద్ది రోజుల్లోనే నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. పనులు అర్ధంతంగా అగిన కనీసం ఎందుకు అగినాయని అడిగే నాధులే కరువయ్యారు. ప్రజా ప్రతినిధులు అధికారులు దీనిపై పట్టింపు చర్యలు తీసుకోవడం లేదని పలువురు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. గత అసెంబ్లి ఎన్నికలకు ముందుగాహడవిడిగా సెంట్రల్‌లైటింగ్ పనులను చెపట్టినారు. రోడ్డు మద్యబాగం నుండి ఇరువైపుల 50 పీట్ల దూరంలో డ్రైనేజి నిర్మాణాన్ని చెపట్టారు. డ్రైనేజి నిర్మాణ పనులు అసంతృప్తిగానే మిగిలాయి. గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి మర్లవద్ద గల కెనాల్ వరకు పనులను చెపట్టినారు. కాని మద్య మద్యలో కొన్ని కారణాలతో కొన్ని ప్రదేశాలలో డ్రైనేజి పనులను నిలిపివేసినారు. డ్రైనేజిని పూర్తి స్థాయిలో కట్టకపోవడంతో ఎక్కడికక్కడ మురుగునీరు నిలువ ఉండడంతో మాన్యువల్ ఉన్నచోట్ల దుర్గందం వెదుజల్లుతుంది. డ్రైనేజి పనులను తక్షణమే పూర్తి చేసి వాటిలోని నీరు చివరి వరకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సెంట్రల్ లైటింగ్ పనులు హడవిడిగా చెపట్టి మద్యలోనే అగిపోయాయి. వాటి మద్యలో లైటింగ్ స్థంబాలను ఏర్పాటు చేసి వాటిని అదునీకరించడంలో విఫలమయ్యారు. రోడ్డు మద్యలో సెంట్రల్ లైటింగ్ డివైడర్ నిర్మించడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. రోడ్డు నిర్మాణం చెపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అధికారులు చొద్యంచూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. డివైడర్ నుండి కేవలం ఒక వాహనము వేళ్లేంత మాత్రమే తారు రోడ్డు ఉండడంతో ద్విచ్ఛక్ర వాహనాదారులు తారురోడ్డుపై నుండి వెళ్లుటకు ఆసక్తి చూపుతున్నారు. కాని వారి వేనుకాల వస్తున్న కార్లు, ఇతర బారీ వాహనాలు వస్తే మట్టిరోడ్డులోకి వీరు వెళ్లాల్సి వస్తుంది. మట్టి రోడ్డు అంతా గుంతమయంతో ఉండడంతో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడం లేదా వెనుకవైపు వస్తున్న వాహనం డీకోట్టడం లాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా మట్టి నుండి వాహనాలు వెళ్లడంతో రోడ్డు పక్కన ఉన్న వ్యాపార, వానిజ్య, నివాస గృహలలోకి దుమ్ము చేరడంతో వారంతా తీవ్ర అసహానానికి, అసంతృప్తికి లోనౌతున్నారు. తక్షణమే పనులు చెపట్టాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా అబివృద్ది పనులు అరాంతరంగా బిల్లులు చెల్లించకపోవడంతోనే ఆపివేయడం వస్తుందని సదరు కాంట్రాక్టర్ తెలిపారు. ఏడు కోట్ల వరకు బిల్లు పెండింగ్ ఉందని, బిల్లులు చెల్లిస్తే తక్షణమే పనులు చేపడుతామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబందించి ఇనుప స్థంబాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు వాటికి సంబందించిన దిమ్మెలను భూమి లెవల్ వరకు నిర్మించి వాటిని ఆపివేసినారు.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే అభివృద్ధి పనులు చెపట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## త్వరలోనే అభివృద్ధి పనులు చేపడుతాం: మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు

చొప్పదండి పట్టణంలో అర్ధంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను సాధ్యమైనంత తొందరలోనే చెపడుతామని మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు తెలిపారు. అధికారుల నుండి ఆదేశాలు రావడంతోనే ఎలాంటి జాప్యం లేకుండా పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# ప్రత్యేకాధికారులేరి..?

- సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు
- వీధి దీపాలు లేక వీధులన్నీ చీకట్లు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పని భారమంతా కారోబార్లపైనే
- పట్టించుకోని అధికారులు

కోనరావుపేట,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలన్నీ సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదు. పలు సమస్యల పై గ్రామ పంచాయతీ కార్యాలయాలకు స్థానికులు వెళ్లితే పట్టించుకునే వారే కరువయ్యారు. పాలక వర్గం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనను తీసుకోచ్చింది. మూడు,నాలుగు గ్రామాలను కలిపి ఒక్క మండలాధికారిని ప్రత్యేకాధికారిగి నియమించింది. ఆయా శాఖలకు చెందిన ప్రత్యేకాధికారులు సొంత శాఖల పనులు చూడడంతో పాటు అదనంగా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు బాధ్యతలు అప్పగించారు. దీంతో పని భారం ఎక్కువై రెండు శాఖలు సరైనా న్యాయం చేయలేకపోతున్నారు. గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకాధికారుల విఫలమవుతున్నారు.చుట్టంచూపుగా పంచాయతీలకు వచ్చి వెల్లడంతో పని భారమంతా కారోబార్ల పై పడుతోంది. అయినప్పటికి ప్రధాన సమస్యల పరిష్కారం మాత్రం అవ్వడం లేదు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక పాలనాధికారుల చేతులోకి గ్రామ పంచాయతీలు వెళ్లాయి. ఇప్పటికే ఎంపీడీవో శశకళ బాధ్యతలు స్వీకరించినప్పటి, నుంచి ఇప్పటి వరకు విధుల్లో చేరలేదు. మెడికల్ లీవ్‌లో వెళ్లిపోయారు. దీంతో ఎంపీడీవో ప్రత్యేకాధికారుగా మండల కేంద్రాన్ని అప్పగించారు. మేజర్ గ్రామ పంచాయతీ కాబట్టి సమస్యలు తాండవిస్తున్న, కార్యదర్శి పట్టించుకోకపోవడం, అంతేకాకుండా ప్రత్యేకాధికారికి ఉన్న అధికారులు ఉండడంతో సొంతగా కార్యదర్శి పనులు చేయలేకపోతున్నాడు. కోనరావుపేట ప్రత్యేకాధికారిగా ఎంపీవో మీర్జాకు అప్పగించారు. కోనరావుపేటతో పాటు మరో మూడు గ్రామాలకు ప్రత్యేకాధికారిగా నియమించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యదర్శుల పనితీరు పర్యవేక్షించడంతో పాటు ప్రత్యేకాధికారులు విధులు, ఆఫీస్ వర్క్ చేసేందుకు ఇబ్బందులు తలెత్తున్నాయి. మంగళ్లపల్లిలో గత కొంత కాలంగా వీధి దీపాలు లేక రోడ్లన్నీ కారు చీకట్లను తలపిస్తున్నారు. వీధుల గుండా వెళ్లాలంటే స్థానికులకు భయాందోళనకు గురి అవుతున్నారు. కొద్ది రోజుల క్రితం బహిర్భూమి కోసం బయటకు వచ్చి మహిళ పై దొంగలు దాడి చేసి బంగారు ఎత్తుకెళ్లిన ఘటనతో మరింతగా భయపడుతున్నారు. పలుమార్లు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకుంట లేరని వాపోయారు. ప్రతి నెల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద పీఎఫ్ఎంఎస్,ఎస్ఎఫ్సీ,జనరల్ ఫండ్ నిధులను మంజూరు చేయగా, వాటిని పాలకవర్గం పదవి కాలంలో సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు వారి చెక్‌పవర్ ద్వారా అవసరాల మేరకు నిధులను వినియోగించేవారు. ప్రస్తుతం ఆ అధికారాలను ప్రత్యేకాధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కల్పించారు. పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్, తాగునీటి పైపు లైన్, వీధి దీపాల నిర్వహణకు సక్రమంగా జరిగేలా చూడలేకపోతున్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు, పంచాయతీ కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ కిస్తీలు లాంటి పనుల బాధ్యతంతా కార్యదర్శి, కారోబార్ల పైనే పడుతోంది. కేవలం పంచాయతీలకు అలా వచ్చి, ఇలా వెళ్లిపోతున్నారు. కొన్ని గ్రామాలకు అయితే ప్రత్యేకాధికారులు వెళ్లిన సంఘటనలు లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అద్దం పడుతోంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలను కేటాయించిన ప్రత్యేకాధికారుల పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు కోరుతున్నారు.



# కూరగాయల మార్కెట్‌కు గ్రహణం

- కట్టారు పక్కన పెట్టారు
- రూ. 2.7 కోట్లతో నిర్మాణం
- ఏడాది కాలంగా నిరుపయోగంగా కూరగాయల మార్కెట్
- టెండర్లు పిలిచిన రాని వ్యాపారులు

వేములవాడ, ప్రభాతవార్త:


వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోఉండాలని మంచి ఉద్దేశ్యంతో నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయంకు గ్రహణం పట్టుకున్నట్లు ఉంది. 2.7 కోట్లతో నిర్మించినా ఏడాది కాలంగా ఖాళీగానే ఉంటుంది. ప్రత్యామ్నాయ అవసరాల కోసమైనా ఉపయోగించకపోవడంతో పడావుగా తయారవుతుంది. వేములవాడ ఎంతో అభివృద్ధి చెందిన కూరగాయల మార్కెట్ ఎక్కడ స్థిరంగా లేదు. గత ప్రభుత్వ హయాంలోనే మార్కెట్ యార్డ్‌లో 30లక్షలు వెచ్చించి కూరగాయల మార్కెట్ కోసం రేకుల షెడ్ వేశారు. అక్కడ రైతులు కొద్ది రోజులు కూరగాయలను అమ్మి మళ్లీ కరోనా నేపథ్యంలో బైపాస్ రోడ్డుకు మార్చారు. అప్పటి నుంచి ఆ షెడ్డు నిరుపయోగంగానే ఉంటుంది. నూతన హంగులతో 2.7 కోట్లతో ఇంటిగ్రేడెట్ మార్కెట్‌ను పట్టణంలోని శ్యామకుంటలో నిర్మించారు. నిర్మాణం పూర్తయి అప్పటి మంత్రితో ప్రారంభించిన అందులో అమ్మకాలు చేసేందుకు వ్యాపారులు ఇష్టపడటం లేదు. దీంతో ఏడాదిగా ఖాళీగానే ఉంటుంది. సకల సదుపాయాలు ఏర్పాటు చేసిన రైతులు అమ్మకాలు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో మున్సిపల్ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచారు. అయినా ఇప్పటి వరకు అమ్మకాలు ప్రారంభం కాలేదు. బైపాస్ రోడ్డు లోనే వ్యాపారులు కూరగాయలు విక్రయిస్తున్నారు. ఇక్కడే మార్కెట్‌కు అనుకూలంగా ఉందని ప్రజలు కూడా కొనుగోలు చేసేందుకు వీలుగా ఉంటుందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. వ్యాపారుల, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండానే కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకుగా ఉన్న మార్కెట్లోకి వెళ్లమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, అక్కడ వ్యాపారాలు కొనసాగవని చెబుతున్నారు. అయితే మార్కెట్ ఖాళీగా ఉండటంతో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడకు కూరగాయల మార్కెట్ కథ మళ్లీ మొదటికే వచ్చిందని అభిప్రాయాలు అయితే వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న మార్కెట్‌లో విక్రయాలు చేపడుతారా... లేకపోతే ఇతర కార్యాలయాలకు ఉపయోగిస్తారా అనే సందిగ్ధతకు అధికారులు తెరదీయాల్సిన అవసరం ఉంది. వేములవాడకు పూర్తి స్థాయి మార్కెట్ కల ఎప్పుడు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.




# అవస్థలు పడుతున్న ప్రయాణికులు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం, కిష్టంపేట, మీర్జంపేట, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాలలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలం ప్రారంభకాకముందే ఎండలు దంచి కొడుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి వంటి జిల్లా కేంద్రాలకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు కానీ బస్సు వచ్చే బస్సు వచ్చే వరకు వేచి ఉండడానికి బస్టాండ్ లేకపోవడంతో చెట్ల కింద దుకాణాదారుల వద్ద నీడకు నిల్చుంటూ నానా ఇబ్బందులకు గురవుతు ప్రయాణం కొనసాగిస్తున్న ఎవరూ పట్టించుకోకపోవడం ఏంటి అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. గంగారం గ్రామంలో బస్ షెల్టర్ కు శిలాఫలకం వేసి సంవత్సరాలు గడుస్తున్న బస్సు షెల్టర్‌కు మోక్షం రావడంలేదని గంగారం గ్రామప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో లక్షలు పెట్టి బస్ షెల్టర్‌ను నిర్మించారు. ఆ షెల్టర్ ఉండడమే కాకుండా ఆ షెల్టర్‌లో సాయంత్రం వేల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఉదయం నుండి బస్ షెల్టర్ బర్ల షెల్టర్‌గా మారుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలనుకుంటున్నారు. బస్సు షెల్టర్ లేక బస్సు వచ్చేంతవరకు వేచి చూడక ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలలో వెళుతున్నారు. అలా వెళ్లడంతో ప్రభుత్వానికి ఆర్థిక నష్టంతో పాటు ప్రయాణికులు ప్రమాదాలు పాలవుతున్నారు. సంబంధిత అధికారులు మండల కేంద్రంలో ఉన్న బస్సు సెంటర్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆయా గ్రామాలలో బస్సు షెల్టర్లను నిర్మించాలని కోరుతున్నారు.





# సెంట్రల్ లైటింగ్ పనుల్లో నిర్లక్ష్యపు నీడలు

- 33 కోట్ల నిధులు కేటాయింపు
- పట్టింపులేని మునిసిపల్ కమిషనర్‌ప్రజా ప్రతినిధులు
- అర్ధాంతరంగా నిలిచిన డ్రైనేజీ పనులు
- పనులు నిర్మించారు.. పక్కన పెట్టారు

చొప్పదండి ప్రబాతవార్త: చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మున్సిపల్ పాలక వర్గం తీర్మాణం చేసి 33 కోట్ల నిధులను విడుదల చేయగా అభివృద్ధి పనులు చెపట్టిన అది కొద్ది రోజుల్లోనే నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. పనులు అర్ధంతంగా అగిన కనీసం ఎందుకు అగినాయని అడిగే నాధులే కరువయ్యారు. ప్రజా ప్రతినిధులు అధికారులు దీనిపై పట్టింపు చర్యలు తీసుకోవడం లేదని పలువురు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. గత అసెంబ్లి ఎన్నికలకు ముందుగాహడవిడిగా సెంట్రల్‌లైటింగ్ పనులను చెపట్టినారు. రోడ్డు మద్యబాగం నుండి ఇరువైపుల 50 పీట్ల దూరంలో డ్రైనేజి నిర్మాణాన్ని చెపట్టారు. డ్రైనేజి నిర్మాణ పనులు అసంతృప్తిగానే మిగిలాయి. గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి మర్లవద్ద గల కెనాల్ వరకు పనులను చెపట్టినారు. కాని మద్య మద్యలో కొన్ని కారణాలతో కొన్ని ప్రదేశాలలో డ్రైనేజి పనులను నిలిపివేసినారు. డ్రైనేజిని పూర్తి స్థాయిలో కట్టకపోవడంతో ఎక్కడికక్కడ మురుగునీరు నిలువ ఉండడంతో మాన్యువల్ ఉన్నచోట్ల దుర్గందం వెదుజల్లుతుంది. డ్రైనేజి పనులను తక్షణమే పూర్తి చేసి వాటిలోని నీరు చివరి వరకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సెంట్రల్ లైటింగ్ పనులు హడవిడిగా చెపట్టి మద్యలోనే అగిపోయాయి. వాటి మద్యలో లైటింగ్ స్థంబాలను ఏర్పాటు చేసి వాటిని అదునీకరించడంలో విఫలమయ్యారు. రోడ్డు మద్యలో సెంట్రల్ లైటింగ్ డివైడర్ నిర్మించడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. రోడ్డు నిర్మాణం చెపట్టకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అధికారులు చొద్యంచూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. డివైడర్ నుండి కేవలం ఒక వాహనము వేళ్లేంత మాత్రమే తారు రోడ్డు ఉండడంతో ద్విచ్చక్ర వాహనాదారులు తారురోడ్డుపై నుండి వెళ్లుటకు ఆసక్తి చూపుతున్నారు. కాని వారి వేనుకాల వస్తున్న కార్లు, ఇతర బారీ వాహనాలు వస్తే మట్టిరోడ్డులోకి వీరు వెళ్లాల్సి వస్తుంది. మట్టి రోడ్డు అంతా గుంతమయంతో ఉండడంతో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడం లేదా వెనుకవైపు వస్తున్న వాహనం డీకోట్టడం లాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా మట్టి నుండి వాహనాలు వెళ్లడంతో రోడ్డు పక్కన ఉన్న వ్యాపార, వానిజ్య, నివాస గృహలలోకి దుమ్ము చేరడంతో వారంతా తీవ్ర అసహానానికి, అసంతృప్తికి లోనౌతున్నారు. తక్షణమే పనులు చెపట్టాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా అబివృద్ధి పనులు అరాంతరంగా బిల్లులు చెల్లించకపోవడంతోనే ఆపివేయడం వస్తుందని సదరు కాంట్రాక్టర్ తెలిపారు. ఏడు కోట్ల వరకు బిల్లు పెండింగ్ ఉందని, బిల్లులు చెల్లిస్తే తక్షణమే పనులు చేపడుతామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబందించి ఇనుప స్థంబాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు వాటికి సంబందించిన దిమ్మెలను భూమి లెవల్ వరకు నిర్మించి వాటిని ఆపివేసినారు.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే అభివృద్ధి పనులు చెపట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## త్వరలోనే అభివృద్ధి పనులు చేపడుతాం: మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు

చొప్పదండి పట్టణంలో అర్దంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను సాధ్యమైనంత తొందరలోనే చెపడుతామని మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు తెలిపారు. అధికారుల నుండి అదేశాలు రావడంతోనే ఎలాంటి జాప్యం లేకుండా పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# ప్రత్యేకాధికారులేరి..?

- సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు
- వీధి దీపాలు లేక వీధులన్నీ చీకట్లు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పని భారమంతా కారోబార్లపైనే
- పట్టించుకోని అధికారులు

కోనరావుపేట,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలన్నీ సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదు. పలు సమస్యల పై గ్రామ పంచాయతీ కార్యాలయాలకు స్థానికులు వెళ్లితే పట్టించుకునే వారే కరువయ్యారు. పాలక వర్గం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనను తీసుకోచ్చింది. మూడు,నాలుగు గ్రామాలను కలిపి ఒక్క మండలాధికారిని ప్రత్యేకాధికారిగి నియమించింది. ఆయా శాఖలకు చెందిన ప్రత్యేకాధికారులు సొంత శాఖల పనులు చూడడంతో పాటు అదనంగా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు బాధ్యతలు అప్పగించారు. దీంతో పని భారం ఎక్కువై రెండు శాఖలు సరైనా న్యాయం చేయలేకపోతున్నారు. గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకాధికారుల విఫలమవుతున్నారు.చుట్టంచూపుగా పంచాయతీలకు వచ్చి వెల్లడంతో పని భారమంతా కారోబార్ల పై పడుతోంది. అయినప్పటికి ప్రధాన సమస్యల పరిష్కారం మాత్రం అవ్వడం లేదు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక పాలనాధికారుల చేతులోకి గ్రామ పంచాయతీలు వెళ్లాయి. ఇప్పటికే ఎంపీడీవో శశకళ బాధ్యతలు స్వీకరించినప్పటి, నుంచి ఇప్పటి వరకు విధుల్లో చేరలేదు. మెడికల్ లీవ్‌లో వెళ్లిపోయారు. దీంతో ఎంపీడీవో ప్రత్యేకాధికారుగా మండల కేంద్రాన్ని అప్పగించారు. మేజర్ గ్రామ పంచాయతీ కాబట్టి సమస్యలు తాండవిస్తున్న, కార్యదర్శి పట్టించుకోకపోవడం, అంతేకాకుండా ప్రత్యేకాధికారికి ఉన్న అధికారులు ఉండడంతో సొంతగా కార్యదర్శి పనులు చేయలేకపోతున్నాడు. కోనరావుపేట ప్రత్యేకాధికారిగా ఎంపీవో మీర్జాకు అప్పగించారు. కోనరావుపేటతో పాటు మరో మూడు గ్రామాలకు ప్రత్యేకాధికారిగా నియమించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యదర్శుల పనితీరు పర్యవేక్షించడంతో పాటు ప్రత్యేకాధికారులు విధులు, ఆఫీస్ వర్క్ చేసేందుకు ఇబ్బందులు తలెత్తున్నాయి. మంగళ్లపల్లిలో గత కొంత కాలంగా వీధి దీపాలు లేక రోడ్లన్నీ కారు చీకట్లను తలపిస్తున్నారు. వీధుల గుండా వెళ్లాలంటే స్థానికులకు భయాందోళనకు గురి అవుతున్నారు. కొద్ది రోజుల క్రితం బహిర్భూమి కోసం బయటకు వచ్చి మహిళ పై దొంగలు దాడి చేసి బంగారు ఎత్తుకెళ్లిన ఘటనతో మరింతగా భయపడుతున్నారు. పలుమార్లు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకుంట లేరని వాపోయారు. ప్రతి నెల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద పీఎఫ్ఎంఎస్,ఎస్ఎఫ్‌సీ,జనరల్ ఫండ్ నిధులను మంజూరు చేయగా, వాటిని పాలకవర్గం పదవి కాలంలో సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు వారి చెక్‌పవర్ ద్వారా అవసరాల మేరకు నిధులను వినియోగించేవారు. ప్రస్తుతం ఆ అధికారాలను ప్రత్యేకాధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్, తాగునీటి పైపు లైన్, వీధి దీపాల నిర్వహణకు సక్రమంగా జరిగేలా చూడలేకపోతున్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు, పంచాయతీ కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ కిస్తీలు లాంటి పనుల బాధ్యతంతా కార్యదర్శి, కారోబార్ల పైనే పడుతోంది. కేవలం పంచాయతీలకు అలా వచ్చి, ఇలా వెళ్లిపోతున్నారు. కొన్ని గ్రామాలకు అయితే ప్రత్యేకాధికారులు వెళ్లిన సంఘటనలు లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అద్దం పడుతోంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలను కేటాయించిన ప్రత్యేకాధికారుల పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు కోరుతున్నారు.

# హోళీ పండుగ వేళ విషాదం..



### ఆటో బోల్తా.. ఒకరి మృతి
### ముగ్గురికి తీవ్ర గాయాలు

కమలాపూర్, ప్రభాత వార్త:

హోళీ పండుగ రోజున కమలాపూర్ మండలం గోపాల్‌పూర్ గ్రామ శివారులో ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడడం వల్ల వంశీ అక్కడికక్కడే మృతి చెందగా ప్రశాంత్, సాయి, వినయ్ లకు తీవ్ర గాయాలు అయిన ఘటన విషాదం రేపింది. హోళీ పండుగ రోజున నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు గంగారపు వినయ్ (డ్రైవర్), బొల్లం ప్రశాంత్, శనిగరపు సాయి, శనిగరపు వంశీ(మృతుడు) హోళీ సంబరాలు జరుపుకుని మద్యం సేవించి శనిగరం నుండి స్వగ్రామం అయిన చర్లపల్లికి వెళ్తుతుండగా ఆటో డ్రైవర్ వినయ్ ఆటోను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడం వల్ల గోపాల్‌పూర్ గ్రామ శివారు వద్ద ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడం వల్ల వంశీ అక్కడికక్కడే చనిపోగా నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన బొల్లారపు ప్రశాంత్, శనిగరపు సాయి, ఆటోడ్రైవర్ గంగారపు వినయ్‌లకు గాయాలు అయ్యాయి. వారి ముగ్గురిని చికిత్స నిమిత్తం వరంగల్ హస్పటల్ కి పంపించారు. మృతునికి శవ పరీక్ష నిమిత్తం ఎంజీఎం కు పంపించినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## ఆనందోత్సాహాల మధ్య హోళీ పండుగ వేడుకలు



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంతో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలోని అన్ని గ్రామాలలో ప్రజలు హోళీ పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా యువతి, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్ హోళీ వేడుకల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఘనంగా హోళీ వేడుకలు జరుపుకున్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ఉదయం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోళీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.... హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల జీవితాలతో రంగుల వలె సంతోషాలు నిండాలని, రైతులు పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## రోగికి చికిత్స కోసం ఎల్ఓసి ఇప్పించిన ఎమ్మెల్సీ..

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మధిర కొమురయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కొనసాగుతుండగా మెరుగైనా వైద్యం కోసం మరిన్ని డబ్బులు అవసరం ఏర్పడగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి చొరవతో రాష్ట్ర ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగా రావు రెండు లక్షల 50వేల ఎల్ఓసి ని ఇప్పించారు. ఆపదలో ఉన్న మాకు ఆదుకొన్నందుకు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హోళీ వేడుకలు..



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో హోళీ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యువతి, యువకులు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా హోళీ సంబరాలు

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రతి ఏడాది ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు మనం హోళీ పండుగను జరుపుకుంటాం. హోళీ పండుగను హోలికాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు రంగులు పూసుకుంటూ ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం జీవితాల్లో



సంతోషాన్ని నింపడం. కేవలం రంగులతో పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని కెమికల్ రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో హోళీని సెలెబ్రేట్ చేసుకున్నారు. కమలాపూర్ మండలంలో అయితే తెల్లవారుజాము నుంచే హోళీ సంబరాలు మొదలయ్యాయి. యూత్ మొత్తం ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని చాలా మంది సెల్ఫీస్ తీసుకున్నారు. స్మార్ట్‌ఫోన్స్ వచ్చాక ఫోటోలు తియ్యడం యూత్ కి అలవాటుగా మారింది. తీసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ హోళీని సహజసిద్ధమైన రంగులతోనే జరుపుకున్నారు.

## కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం మహోత్సవం



ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజున శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణానికి కొండాపురం గ్రామ స్తుడు సింగతి సత్యనారాయణ వసంత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పుస్తె మట్టెలు అందించారు. అనంతరం అంగరంగ వైభవంగా వేద పండితులతోని కళ్యాణ మహోత్సవం జరిపించారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ తాజా సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ, మాజీ సర్పంచి డి. రాజిరెడ్డి, కాంగ్రెస్ మండ´ల అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, డాక్టర్ గురువారెడ్డి, గుడి సేవకుడు సిం గతి లింగయ్య, భాగ్యలక్ష్మి, గ్రామ ప్రజలు, అదిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా తిలకించినారు.

## గుల్లకోటలో ఎడ్ల బండ్ల పోటీలు



ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని సోమవారం రోజున గుల్లకోట వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించడం జరిగింది. 27 ఎడ్లబండ్లు పాల్గొనగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి పొట్లపల్లి సాగర్, ఆచలాపూర్ పావుతులం బంగారం ,సింహాచలం పల్లవిజగన్ బహుకరించడం జరిగింది. ద్వితీయ బహుమతి పెంచాల లక్ష్మణ్ 10 తులాల వెండి బహుమతిని భూసారపు రమేష్, గొల్లపల్లి శంకర్‌గౌడ్ ప్రధానం చేయడం జరిగింది. మూడవ బహుమతి పొన్నం రిత్విక్ గుల్లకోట అంకమల్ల శోభన ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సన మారుతి, మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప ,తిరుపతి, మాజీ సర్పంచ్ సింహాచలం జగన్, భూసారపు రమేష్, గొల్లపల్లి శంకర్, రేణిగుంట శ్రీనివాస్, గుండా గంగయ్య, జల్లెళ్ల కనకయ్య, శ్రీనివాస్, ఎడ్లబండ్ల పోటీదారులు భక్తులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో హోళీ సంబరాలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో హోళీ సంబరాలు సత్సంగ సభ్యులుచే ఘనంగా జరిపారు. మాతలు, భక్తులు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ వయస్సును మరచి చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్‌కుమార్, యాదగిరి మారుతిరావు, జిల్లా ప్రభాకర్, పల్లెర్ల కిషన్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టండి

### లేకపోతే జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తాం
### ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ సదానందం డిమాండ్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా, అనేక ప్రాంతాల్లో జరుగుతున్న గంజాయి సరఫరాను పూర్తి స్థాయిలో నివారించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ సదానందం కోరారు. ఈ రోజుల్లో మద్యం మత్తుకన్నా, సెల్‌ఫోన్ మత్తుకన్నా చాలా ప్రమాదకరమైన మత్తు గంజాయి, డ్రగ్స్ వీటిని అరికట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఈ రాష్ట్ర భవిష్యత్తు అధోగతి పాలవుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా చేస్తున్న ఈ గంజాయి డ్రగ్స్ ముఠాలను ఏ విధంగా ఉపేక్షించకుండా కఠినంగా నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ, జగిత్యాల జిల్లాను గంజాయి లేని జిల్లాగా పూర్తిస్థాయిలో నిలబెట్టాలని



కోరారు. వీటిని నివారించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో భారీ స్థాయిలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జగిత్యాల జిల్లా కన్వీనర్ నరేష్, కో కన్వీనర్లు ప్రభాస్, ప్రణీత్, దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగుల కేళీ... హోలీ

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
రంగుల కేళీ హోలీ పండగ వేడుకలు ముస్తాబాద్ మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి కామదహనం జరిపి సోమవారం హోలీ పండుగ వేడుకలను చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు, రంగు నీళ్లు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలను జరుపుకున్నారు. చిన్న పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు వారి వారి స్నేహితుల ఇండ్లకు వద్దకు వెళ్లి రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన హోలీ వేడుకల్లో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పాల్గొన్ని రంగులు చల్లుతూ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుందని, దీని వల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయని, కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది వాధనతో ఈ పండుగను చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా జరుపుకోవడం ఆనవాయితీ వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ఎస్సీ కాలనీలో మాజీ వార్డు సభ్యులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మానుమండ్ల సంతప్ ఆధ్వర్యంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మాకు అండదండగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరువట్ల మహేందర్,నెరవట్ల కిష్టయ్య, మానుమండ్ల భూమయ్య, మొదుంపల్లి భూమయ్య,నెరువట్ల తేజు రాజు,బెజ్జంకి సంతోష్,నెరువట్ల చంద్రయ్య, మానుమండ్ల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్వగృహంలో నాయకులు కార్యకర్తలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. చీ
ఎమ్మెల్యే చింతకుంటకు నాయకులు కలర్లు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదిగో బోరు శబ్దం...

### శబ్దం వినగానే వాలిపోతున్న కింది స్థాయి సిబ్బంది
### అక్రమంగా వసూళ్లు - రెవెన్యూ ఖజానాకు గండి

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ పట్టణంతోపాటు శివారు ప్రాంతాల్లో నీటి ఇబ్బందులతోపాటు నూతనంగా చేపట్టే ఇంటి నిర్మాణాల్లో బోరు తప్పనిసరి. బోరు వేసేందుకు అనుమతుల కోసం కార్యాలయం చుట్టూ తిరిగిన నెలల తరబడి సమయం పడుతుంది. దీంతో అనుమతులు లేకుండానే బోర్లు వేస్తున్నారు. బోరు శబ్దం వినగానే సంబంధిత శాఖ కింది స్థాయి సిబ్బంది వచ్చి పనులు ఆపేస్తున్నారు. బోరుకు అనుమతి కావాలని లేకపోతే బండిని సీజ్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటి నిర్మాణానికి బోర్ వేస్తుండగా అనుమతులు ఉన్నాయా అని అడిగి అనుమతులు లేకుంటే వాహనాన్ని సీజ్ చేస్తామని బెదిరించడంతో కొద్ది సేపు బోర్ పనులు నిలిచిపోయాయి. ఆ ఇంటి యాజమాని డబ్బులు ముట్ట చెప్పడంతో కాసేపటి తరువాత యథావిధిగా బోరు పనులు జరిగాయి. ఎలా సాధ్యమైందని ఆరా తీస్తే కొంత మొత్తం ఇస్తే వెళ్లిపోయారని సమాచారం. బోర్ వేస్తే నీళ్ల పడతాయో లేదో కానీ రెవెన్యూ సిబ్బందిలో కాసులైతే పడుతున్నాయి.

ఇది వేములవాడ పట్టణంతోపాటు శివారు ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న అవినీతి తంతు. ఎక్కడ బోరు శబ్ధం వినిపించిన అక్కడ వాలిపోతుంటారు సంబంధిత శాఖ కింది స్థాయి సిబ్బంది. అనుమతులు లేకుండా పనులు జరిగితే నిలిపివేయాలి కానీ వారిని బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో సంబంధిత శాఖ ఖజానాకు చేరాల్సిన సొమ్ము సిబ్బంది జేబులోకి వెళ్తుంది. వోల్టా చట్టం ప్రకారం బోర్ వేసేందుకు సంబంధిత మండల రెవెన్యూ కార్యాలయంలో డిడి ద్వారా నగదు చెల్లించి స్థల ధ్రువీకరణ పత్రం జతపరిచి దరఖాస్తు చేసుకోవాలి. అయితే మంజూరులో నెలల తరబడి జాప్యం జరుగుతుండటంతో అక్రమంగా బోర్లు వేస్తున్నారు.

**అన్ని మేమే చూసుకుంటాం...**
ఇంటి నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన అన్ని మేమే చూసుకుంటామని బిల్డర్లు యాజమానుల వద్ద చెప్పుతూ ఇంటి నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఇంటి పర్మిషన్ లేకుండా నకిలీ పత్రాలు సృష్టించి సంతకాలు పెడుతూ యాజమానుల దగ్గర అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా



బోరు వేసే ముందు కూడా మేమే చూసుకుంటాం మీకు ఏమి సమస్య లేదు అంటూ బోర్ వేసే యాజమాని కాంట్రాక్టర్ కుమ్మక్కయి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎవరైనా వస్తే నేనే చూసుకుంటానని భరోసా ఇస్తున్నారు. శనివారం సాయంత్రం, ఆదివారం సెలవు దినాలు చూసుకొని బోర్లు వేస్తున్నారు. చీకటి పడిన తర్వాత లేదా తెల్లవారు జామున బోర్ వేస్కోమని ముహూర్తాలు కూడా వారే చెబుతున్నారు. ఇలాంటి అక్రమంగా జరుగుతున్న వ్యాపారాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పెద్దపల్లి వార్త

**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

## ఘనంగా హోలీ సంబురాలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీలో ఆదివారం గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్, పోలీస్ సిబ్బందితో కలిసి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ప్రజలు హోలీ వేడుకలను జరుపుకున్నారు. కాలనీలో ఎక్కడ చూసిన హోలీ వేడుకలు కనువిందు చేశాయి. వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ఇలా రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని ప్రజలు నమ్ముతారు. దీన్ని ప్రేమ, అభిరుచి, భావోద్వేగాలు, బంధుత్వానికి ప్రతీకగా భావిస్తారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా జనరల్ సెక్రటరీగా శంకర్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
ఐఎన్‌టియుసి పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలకు చెందిన సింగరేణి ఉద్యోగి నీరటి శంకర్‌ను నియామకం చేస్తూ నియామక కాపీని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్ అందించి ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందు సంస్థను బలోపేతం చేసేందుకు పని చేస్తానని శంకర్ అన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాసుకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ఇప్పల్లపల్లి, సీతంపల్లికి మాజీ మంత్రి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని ఇప్పల్లపల్లి (రామకృష్ణపూర్), సీతంపల్లి గ్రామాలకు నేడు మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ రానున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి, రైతులను కలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**ములకలపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో హోలీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలంపాడు గ్రామంలో యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. పురవీధుల్లో తిరుగుతూ రంగులు చల్లి సందడి చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా జరిపారు.

# ఆచార వ్యవవహారాలను కాపాడాల్సిన బాధ్యత అందరిది

**- పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు ఆలువాల విష్ణు**

రామడుగు ప్రభాతవార్త:

అనాధిగా వస్తున్నటువంటి ఆచార వ్యవహారాలను కాపాడాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని పద్మశాలి యువజన సంఘం అద్యక్షులు అలువాల విష్ణు అన్నారు. సోమవారం గోపాల్‌రావుపేట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి పంచమ విశంతి వార్షికోత్సవం సందర్బంగా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా కళ్యాణం కొరకు పద్మశాలీల ఆడపడుచు శ్రీ పద్మావతి దేవికి పట్టు వస్త్రాలు సారే, ఒడిబియ్యము పద్మశాలి సమాజం తరుఫున అమ్మవార్లకు స్వామి వారికి సర్పించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ హరికే అత్తింటివారము సిరికి పుట్టింటి వారము అనే సనాతన ధర్మాన్ని పాటిస్తూ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని అన్నారు. స్వామి వారికి సంబందించినటువంటి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సారెను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ డింగిరి సత్యనారాయణ చార్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అద్యక్షులు కొలిపాక మల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు సిరిపురం సత్యనారాయణ, మోర భద్రేశం, కొలిపాక మల్లేశం, మచ్చ లచ్చయ్య, కొలిపాక నాగరాజు, రుద్ర నాగరాజు, నల్ల అంజయ్య, కొలిపాక కమలాకర్, కొలిపాక సత్తయ్య, అలువాల సుధాకర్, బూర్ల రామచంద్రం, గాజుల కేశవులు, స్వర్గం లక్ష్మి నారాయణ, కొలిపాక



రాములు, కొలిపాక పురు షోత్తం, భూమయ్య, సిరిపురం మధుసుదన్, ఐట్ల మల్లేశం, గోనే రమేష్, సిరిపురం నారాయణ, మచ్చ మనోహర్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మినారాయణ, ప్రవీణ్, పురుషోత్తం, చంద్రయ్య, నారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ నార్ల రమేష్, సభ్యులు దొనపాటి సీతారాం రెడ్డి, కాసారపు బుచ్చి రాములు, మల్లేశం, రామస్వామి, రాజిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## సీసీ రోడ్ల పేరుతో ప్రభుత్వ ప్రజాధనం వృధా

**నవ్వి పోవుదురు గాక రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభం**

**అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు ప్రధాన కారణం**



చిగురుమామిడి, ప్రభాతవార్త

సీసీ రోడ్ల పేరుతో ప్రభుత్వ ప్రజా ధనం యథేచ్ఛగా వృథా చేస్తున్న వైనం చూసి పలువురు నవ్వుతున్నారు. ఇంతకీ ఎక్కడ అనుకుంటున్నారా ? చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఓ వీధిలో పోసిన సీసీ రోడ్డే ఇందుకు ఉదాహరణ. చూడండి వీధిలో పోసిన సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభాలు ఉన్నప్పటికి వాటిని పట్టించుకోకుండా ఆగ మేఘాల మీద సీసీ పోసి చేతులు దులుపుకున్నారు. ఇలా రోడ్డుకు మధ్యలో విద్యుత్ స్థంభం అడ్డుగా ఉన్నట్లు అయితే రాకపోకలకు ఎలా సాధ్యం అవుతుందని ఆ వీధిలోని గ్రామస్థులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండానే ఇష్టారాజ్యంగా సీసీలు పోసేస్తున్నారు. ఇక ఇదే వీధిలో మరో విచిత్రం కూడా చోటు చేసుకుంది. ఈ వీధికి రెండు దారులు ఉండటం వలన గతంలో ఓ వైపు అల్రెడీ సీసీ పోసినప్పటికి ఇప్పుడు అదే వీధికి మరో వైపు నుండి సీసీ పోశారని గ్రామస్థులు వాపోతున్నారు. అసలు గ్రామంలో ఏ వీధిలో సీసీ రోడ్డు అవసరం ఉన్నది లేనిది చూడకుండానే, కనీసం గ్రామసభలు కూడా నిర్వహించకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండానే, మార్చి నెల ముగిసిపోతుందని సీసీలు పోస్తున్నారు. సీసీ రోడ్ల విషయంలో అవసరం, నాణ్యత, నిబంధనలు పాటించాలని, అధికారుల పర్యవేక్షణ లేకుండా సీసీలు పూర్తి చేయరాదని, ఇలాంటి సందర్భాలలో పర్యవేక్షించాల్సిన అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటని ఇందుర్తి గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

## సామాజిక సేవలో ఆత్మ సంతృప్తి ఉంటుంది

– చైల్డ్ అండ్ ఉమెన్ హెల్పింగ్ హాండ్స్ చైర్మెన్ సానాది వెంకటేష్



చొప్పదండి ప్రభాతవార్త:

సామాజిక సేవా చేయాలనే సంకల్పం ఉండి సేవలు అందించిన వారికి ఆత్మ సంతృప్తి ఉంటుందని చైల్డ్ అండ్ ఉమెన్ హెల్పింగ్ హాండ్స్ చైర్మెన్ సానాది వెంకటేష్ అన్నారు. ఈ మేరకు అమ్ముల అనూష రాజు దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్బంగా పలు వృద్దాశ్రామలలో ఉన్న వృద్దులకు అన్న సంతర్పణ చేయగా ఆయన మాట్లాడారు. తమ సంస్థ ఆద్వర్యంలో నిరుపేద వృద్దులకు అన్నసంతర్పణ చేయడం అనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ నేటి ఆదునిక, సాంకేతిక కాలంలో సామాజిక సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వృద్దులను అనాధాశ్రామలలో చేర్చకుండా వారి సంతానం తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. జన్మనివ్వడమే వారు చేసిన గొప్ప అని ఎవరు కూడా వారి తల్లిదండ్రులను చేర్చవద్దని అన్నారు. వృద్దాశ్రామలలో ఉన్న వృద్దులకు తాము ఉన్నామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్బంగా వృద్దులకు అన్నసంతర్పణ చేసిన దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## యువత కేరింతలు.. హోలి సంబరాలు..



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిదిలోని పలు గ్రామాలలో హోలి సంబరాలు అంబరాన్ని అంటాయి. యువత కేరింతలతో జోష్‌తోహోలి సంబరాలను నిర్వహించుకున్నారు. స్నేహితులు, బందువులు, ఒకరికొకరు రంగులను పులుముకుంటూ కేరింతలు కొడుతూ సంబరాలలో మునిగి తెలారు. పలువురు మహిళలు కూడా హోలి సంబరాలను సంతోషంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి మద్యాహ్నం వరకు యువకులు రోడ్లపై తిరుగుతూ కేరింతలు కొడుతూ సంబరాలలో నిమగ్నమయినారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో హోలి వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో హోలి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి అద్యక్షులు పడకంటి కృష్ణ మాట్లాడుతూ హిందువులు, వసంత కాలంలో చేసుకునే పండగ హోలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు చేపూరి సత్యనారాయణ గౌడ్, కటుకం మల్లికార్జున్, దండె లింగన్న, మొలుమురి రమేష్, దండె మహేష్, చల్లా అనూష్, జిట్ట కుమార్, అనుకారి సాయి, రఘు, కొక్కుల కనుకయ్య, సిరిపురంశ్రీనివాస్, మొలుమురి రాజేశం, గంగు సంపత్, స్వర్గం కళ్యాణ్, కొత్త సిద్దార్థ్, పవన్, మనోహర్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

హోలీ పర్వదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పురస్క రించుకుని ఒక్కరినొక్కరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు చల్లుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ హోలీ వేడుకలలో పాల్గొని పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పర్వదినం పురస్కరించుకుని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీ సీతారామస్వామి డోలోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి డోలోత్సవం వైభవంగా జరిగింది. హోలీ పర్వదినం పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊయలలో ఊపుతూ ఆలయ అర్చకులు డోలోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి డోలోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## జ్ఞాన సరస్వతి ఆలయంలో హోలి వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల అద్వర్యంలో హోలి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పౌర్ణమి పర్వదినం కావడంతో ఉదయం ఆలయంలో అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల ఆద్వర్యంలో హోలి వేడుకలను ఆలయ ప్రాంగాణంలో ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులను పూసుకుంటూ సాంస్కృతి సంప్రదాయాలను కొనియాడారు. హోలి పాటలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం అన్న సంతర్పణ నిర్వహించగా పలువురు అన్నప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం అమ్మవారి పల్లకిసేవాలో పలువురు భక్తులు వారి సేవలను అందించారు. అనంతరం ఉంజల్ సేవా నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్‌లు భక్తులకు ఆశీర్వచనాలనుఅందజేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు ఇచ్చారు.

# వేములవాడ వార్త



వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని శ్రీ లక్షిమ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా రథయాత్ర నిర్వహించగా భక్తులు మంగళహారతులతో రథం ముందు స్వాగతం పలికారు. ప్రతి ఏటా హోళీ పండుగ రోజున నిర్వహించే రథోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి గోవిందా గోవిందా నామస్మరణతో రథం వెంట శోభయాత్రలో భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి మేలుకొలుపు, డోలోత్సవం, పూర్ణాహుతి, పుష్పయాగం, పూర్ణాహుతి, రథహోమం తదితర కార్య క్రమాలను నిర్వహించారు. రాత్రి గ్రామ బలి అనంతరం బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి రెడ్డి, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, కొండ లక్ష్మణ్ గౌడ్, ఏనుగుల లచ్చిరెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గంప పవన్, అంబాల శ్రీకాంత్, కాసారపు గంగాధర్, చింతపల్లి మునీందర్ రెడ్డి, పెద్ద ఎత్తున గ్రామస్తులు ఉన్నారు.

## వేములవాడలో ఘనంగా హోళీ వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంలో సోమవారం హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, యువకులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పట్టణంలో హోళీ వేడుకల్లో పాల్గొని సంబురాలు జరిపారు. వైద్యులు, జర్నలిస్టులు తదితరులతో కలిసి రంగులు చల్లుకున్నారు. పట్టణ సిఐ కరుణాకర్ హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలైన పండుగలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. యువకులు పాశ్చత్య పోకడలకు పోయి హిందూ సంప్రదాయాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. సంప్రదాయం, కట్టుబాట్ల గురించి నేతి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, వైద్యులు మనోహర్, నాగ రమేష్, జర్నలిస్ట్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ



**చందుర్తి, ప్రభాతవార్త.**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. చందుర్తి మండలం మూడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వేములవాడ నుంచి రుద్రంగి వెళ్తున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని, భద్రత వాహనాలను ఎన్నికల ప్రత్యేక అధికారులు, పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆది శ్రీనివాస్ పూర్తి స్థాయిలో పోలీసులకు సహకరించారు.

## బుద్ధ విహార్ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**చందుర్తి, ప్రభాతవార్త**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో గుట్టపైన ఏర్పాటు చేసిన బుద్ధ విహార్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చార్వాక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బుద్ధ విహార్ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు దప్పుల అశోక్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం బుద్ధ విహార కమిటీ ఆధ్వర్యంలో దప్పుల అశోక్ సారథ్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో బౌద్ధ పౌర్ణమి రావడం మూలంగా గుట్టపైకి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొని పైకి ఎక్కవలసి వస్తుందని, చిన్న పిల్లలకు, వృద్ధులకు ఇబ్బంది కాకుండా 4 ముఖ్యమైన పనులను అందరి సహకారంతో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందులో గుట్టపైకి మెట్లను ఏర్పాటు చేయడం, గుట్టపైన విశాలమైన ప్రదేశం ఉన్నందున 500 మంది కూర్చుండేలా నీడను ఏర్పాటు చేయాలని, గుట్టపైన మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి నీటి కొరత లేకుండా చూడటం కోసం, గుట్ట కింద చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం సంబంధించిన బోరు నుంచి పైకి పైపుల ద్వారా వాటర్ సప్లైని తీసుకు వెళ్లడం కోసం తీర్మానించారు. ఈ నాలుగు కార్యక్రమాలు వచ్చే మే 23వ తేదీ వరకు పూర్తి చేయాలని చర్చించారు. ఈ సందర్భంగా బుద్ధ విహార్ అభివృద్ధి కమిటీని కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దప్పుల అశోక్, ఉపాధ్యక్షులుగా దయ్యాక కమలాకర్, కోశాధికారిగా డికొండ విజయ్ కుమార్, సలహాదారులుగా ఉచ్చిడి రాజిరెడ్డి, చీటి విద్యా సాగర్ రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, బర్క గోపాల్, వర్కింగ్ మెంబర్స్‌గా ఇందూరి రాములు, ఎన్నాం లింగయ్య, మ్యాకల మునీందర్‌లను ఎన్నుకున్నారు. అలాగే మెట్ల నిర్మాణం కోసం ఉపాసకులు కొమ్ము రమేష్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బౌద్ధ విహార సభ్యులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో ఎంఎ నసిర్ సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.

## హోళీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రభాతవార్త.**



హోళీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణంలో హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రజలకు హోళీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయని అన్నారు. మనం జరుపుకునే పండుగలు చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయస్సుల వారు ఎంతో సంతోషంగా హోళీ వేడుకలు జరుపుకోవడం అనాదిగా వస్తుందని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు.

## ఘనంగా హోళీ పండుగ వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలంలో హోళీ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు వేసుకొని హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, నాయకులు గొట్టె ప్రభాకర్, సిరికొండ శ్రీనివాస్, చిలక పెంటయ్య, సిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు. మండలంలో మిగతా గ్రామాల్లో సైతం హోళీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. హోళీ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## హోళీ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



హోళీ పండుగను పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద జరిగిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల నుంచి పెద్దల పిల్లల వరకు అందరితో కలిసి రంగులు జల్లుకుంటూ ఆనందంగా గడిపారు. తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని చాటుకునే పండుగ హోళీ అని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలకు ఆయన పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## తల్లాడలో హోలీ సంబరాలు




*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

హోలీ సందర్భంగా మండలంలోని పిల్లలతో పాటు పెద్దలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం



నుండి మధ్యాహ్నం వరకు పిల్లలు, పెద్దలు ఎండను సైతం లెక్కచేయకుండా రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. మల్సూరుతండాలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి గిరిజన మహిళలతో కలిసి హోలీ డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక పూజలు



*కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త*

హోలీ పండుగను పురస్కరించుకుని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కల్లూరు పెద్ద చెరువు కట్ట మీదగల శ్రీ శివాంజనేయస్వామి వారి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, బాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, టి. నరసింహారావు, తురాబ్ అలీ, నోటి కృష్ణారెడ్డి, బొప్పన శ్రీనాథ్, పాపబత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా భూమండ్ల సతీష్ నియమాకం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన భూమండ్ల సతీష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల యువ మోర్చా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జనమే జయ రెడ్డి, మండల ప్రధాన కార్యదరిశ ఆలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్గ అశోక్, దండు ఉపేందర్, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల కార్యదర్శి బండి కిషన్, క్యసాగల మహేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, గడ్డం రమేష్, భూమండ్ల మురళి, గాజుల బంగారి, బాల్ద అజయ్, భూమండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త*

దమ్మపేట మండల వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగలను ఒకరినొకరు జల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని మల్కారం, పట్వారిగూడెం, గండుగులపలి ్ల, సుధాపల్లి, మల్లారం, మొద్దులగూడెం, ముష్టిబండ తదితర గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా వేడుకలను చేసుకున్నారు.

## రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

దమ్మపేటకు చెందిన రామ భక్తులు ఎంతో భక్తిప్రపత్తులతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణమహోత్సవానికి గోటితో ఒలిచిన తలంబ్రాలను సిద్ధం చేశారు. భక్తబృందం ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి వీటిని ఒలవడం జరిగింది. కాగా సోమవారం భద్రాచలం దేవాలయంలో సమర్పించేందుకు గాను భక్తబృందం గోటితలంబ్రాలను తీసుకొని వెళ్ళారు. భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి వేడుకలలో స్వామివారి కల్యాణమహోత్సవంలో తలంబ్రాలను వినియోగించనున్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన జారె



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలానికి చెందిన వారు సత్తుపల్లి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ సోమవారం పరామర్శించారు. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కోండ్రు శ్రావణ్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌లో గాయపడి సత్తుపల్లి వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సత్తుపల్లి వెళ్ళిన జారె వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని సూచనలు చేశారు.

# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## మంథనిలో ఘనంగా హోళీవేడుకలు



*మంథని - ప్రభాతవార్త*

హోళీ పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ సంబరాలను జరుపుకున్నారు. చిన్నా పెద్దాతేడా లేకుండా అందరు హోళీవేడుకల్లో పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని రంగులు పూసుకున్నారు. చిన్నారులు హోళీ రంగులు పూసుకుంటూ వీధుల్లో సందడి చేశారు. మహిళలు సైతం రంగులు పూసుకుని హోళీవేడుకల్లో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*చందుర్తి, ప్రభాతవార్త:*

చందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ రూరల్ మండల పరిధిలో మల్లారం 132/33కెవి సబ్ స్టేషన్, 33 కెవి మర్రిగడ్డ లైన్ మరమ్మత్తులు ఉన్నందున మర్రిగడ్డ, తిమ్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో మర్రిగడ్డ, తిమ్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో మర్రిగడ్డ, తిమ్మాపూర్, మూడపల్లి, అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి, జోగాపూర్, ఎన్గల్, రామన్నపేట, చందుర్తి, నర్సింగాపూర్ గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు. అలాగే 33 కెవి రుద్రంగి ఫీడర్ మరమ్మత్తులు ఉన్నందున మల్యాల, రుద్రంగి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని మల్యాల, చెరువుకుంటపల్లి, రుద్రంగిలో మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. వినియోగదారులు సహకరించాలని సెస్ ఎఈ మహేష్ తెలిపారు.

## . వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన వేడుక

*దమ్మపేట రూరల్ ,మార్చి 25 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి ఆధ్వర్యంలో ఆలయకమిటీ ఛైర్మన్ పసుమర్తి రామభద్రరావు ప్రత్యేకంగా తయారు చేయించిన అయ్యప్ప స్వామి కేక్‌ను కట్ చేశారు. ఉదయం 5 గంటలనుండే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీక్ష చేసిన భక్తులు అయ్యప్ప జన్మదిన వేడుకలలో భజనలు చేస్తూ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిపే ఈ వేడకలను తిలకించడానికి పరిసరాలనుండి అయ్యప్ప దీక్షాదారులు వచ్చి పండుగ వాతావరణంలో కేక్ కటింగ్ చేసి ఉత్సాహంగా పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఇదే మాదిరిగా ఏప్రియల్ 14న విషు పూజ కూడా నిర్వహిస్తామని, మే 5న జరిగే అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవానికి మండలంలోని పరిసరాలనుండి, ఇతర ప్రాంతాలనుండి భక్తులు వేలాదిగా పాల్గొనాలని ఆయలకమిటీ చూర్మన్ కోరారు. కార్యక్రమంలో ఆలయఅర్చకులు, భక్తులు కొంకా శ్రీనివాసరావు,పసుమర్తి సోమేశ్వరరావు, పసుమర్తి శ్రీనివాసరావు, అడపా సాయి, చెన్నారావు, యార్లగడ్డ సూరిబాబు, పరిటాల రాంబాబు,తాళ్ళ శ్రీనివాసరావు, గంగాధర శ్రీనివాసరావు,మురళీ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెంకన్న కళ్యాణం

**ఇబ్రహీంపట్నం, మార్చి 25, ప్రభాతవార్త:-** మండలంలోని వేముల కుర్తి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వెంకన్న కళ్యాణం వైభవంగా జరిగింది. నిర్మల్ జిల్లా కోర్ట్ పీపీ గుడ్ల రామకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా వారిని దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కళ్యాణం మహోత్సవం గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, ఎంపీటీసీ దేశెట్టి మమతా రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సున్నం



నవ్వశ్రీ సత్యం, రాధారపుదేవదాస్, ఆలయ కమిటీ చైర్మన్ అరె నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడంలేదని భర్త బలవన్మరణం

**-సిరిసిల్ల వాసి కొలనూర్‌లో ఆత్మహత్య**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

నిత్యం గొడవలు పడడంతో పాటు భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన భర్త ఉరేసుకోని బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన కోనరావుపేట మండలం కొలనూర్‌లో సోమ వారం చోటు చేసుకుంది. ఎస్సై అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన గూడూరి సాగర్(28) అనే డ్రైవర్ ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపాడు. సాగర్ అదే నగర్‌కు చెందిన అనూషను ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్లి అయినప్పటి నుంచి అత్తింటి వారి ఇంట్లోనే నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలంగా భార్య, భర్తల మధ్య గొడలు జరుగు తుండేవన్నారు. పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా అయి నట్లు తెలిపారు. సాగర్ తల్లి చంద్రకళ, తండ్రి బాబు లు కొద్ది రోజులుగా కొల నూర్ గ్రామంలో ఒకరి ఇంట్లో మహిళ బాగోగులు చూసుకుంటూ ఉంటున్నారు.. నెల రోజుల క్రితం సాగర్, తన భార్య అనూషకు గొడవ జరిగిందనీ, అప్పటి నుంచి సాగర్ దిగాలు ఉంటున్నాడని



తెలిపారు. శనివారం రాత్రి సమయంలో తల్లి నివాసం ఉంటున్న కొలనూర్‌కు వచ్చిన సాగర్‌కు ఫోన్ చేసి తలుపు తీయమన్నాడని అన్నారు. దీంతో వారంతా నిద్రలోకి జారుకున్న తర్వాత సాగర్ చీరతో మేడ పై ఉన్న ఇనుప రాడుకు ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తెల్లవారుజామున పక్కంటి వారు చూసి తల్లిదండ్రులకు సమాచారం అందించారని, వెంటనే తాము ఘటన స్థలానికి చేరుకోని, తండ్రి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రాజారాంపల్లి వైశ్య సోదరులు హోళీ సంబరాలు



**ఎండపల్లి, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సోమవారం రోజు ఆర్యవైశ్య సోదరులు హోళీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అక్కినపెల్లి రవికుమార్, రాయించు సదాశివ్, రావికంటి గట్టు ఇరుకుల్లా సంతోష్‌కుమార్, రేణికుంట సతీష్‌రమేష్‌లు రాయించు రాజేంధర్, పాత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని వస్తువులు దగ్ధం

**తంగళ్ళపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:-**



తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన చక్రాల శ్రీకాంత్ ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి ఇంట్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు, డబ్బు, నగలు తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్‌తో సుమారు లక్షకు పైచిలుక వరకు నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ పడగల మానస బాధితుడు శ్రీకాంత్ కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సాయం తక్షనసాయంగా అందజేశారు. అలాగే కాంగ్రెస్ మండల అద్యక్షుడు జలగం ప్రవీణ్, నాయకులు నేరెళ్ళ నర్సింగం, చుక్క శేఖర్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆధైర్య పడవద్దు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని బాధితునికి భరోసా కల్పించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి పొన్నం అనుచిత వాఖ్యలు మానుకోవాలి

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగాధర్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**



తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పై కౌశిక్‌రెడ్డి చేస్తున్న అనుచిత వాఖ్యలను వెంటనే మానుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రేకు గురైనా బడుగు, బలహీన వర్గాలకు చెందిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ పై విమర్శలు చేసే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి లేదన్నారు. తెలంగాణ ఉద్యమ దశలో మానుకోటలో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన కౌశిక్‌రెడ్డి, ఎన్నికల సమయంలో హుజురాబాద్ ప్రజలు గెలిపించకపోతే శవయాత్ర చేస్తానని భయపెట్టి గెలిచావని అన్నారు. ఇకనైనా పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వాఖ్యలు మానుకోకపోతే, నియోజకవర్గ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. భేషరత్‌గా పొన్నం ప్రభాకర్‌కు క్షమాపణలు చేపాలని చేపూరి గంగాధర్ డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులకు అప్పులు..

**-బిల్లులు రాక తిప్పలు...!**

**రామగిరి-ప్రభాతవార్త**

మండలంలోని నాగేపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ గ్రామంలో అబివృద్ధి పనులు చేసినా సకాలంలో బిల్లులు రాక అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా గత ఇరవై ఏండ్ల క్రితం చేసిన కుల వృత్తి పనినే జీవనాధారంగా నేడు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు నిలిచిపోయి సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో మరల మటన్‌షాపు నిర్వహించడం జరుగుతుందని ఓదెలు తెలిపారు. గ్రామపంచాయతీలో స్మశానవాటిక, పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, సిమెంటు రోడ్డులు, డ్రైనేజీలు, క్రీడా ప్రాంగనాలకు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసి బిల్లుల కోసం సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నామని ఓదెలు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుంచి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసిన ఏ పనికి ఇంతవరకు పూర్తిస్థాయిలో బిల్లులు రాలేదని వాపోతున్నారు. లక్షల రూపాయలు అప్పు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని పనులు పూర్తయ్యి ఏండ్లు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు తీసుకోలేదని చేసిన అప్పులు తీరుతాయో లేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే విడుదల చేసి అప్పుల భారంతో మగ్గుతున్న సర్పంచులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎల్లమ్మ సిద్ధోగానికి ఎంపీ సంజయ్‌కి ఆహ్వానం

**తంగళ్ళపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:-**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆద్వర్యంలో జరిగే ఎల్లమ్మ సిద్ధోగానికి రావాలని ఎంపి బండి సంజయ్‌ని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీకి అమ్మవారి పసుపు, కుంకుమతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం హోలీ పండుగ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో బిజేపి మండల అద్యక్షుడు శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు హోలీ సంబరాల్లో పాల్గొని ఎంపీకి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ది బలరాం, భాస్కర్, పరశురాములు, బిజేపి మండల అద్యక్షుడు శ్రీధర్ రావు, బీజేవైఎం నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న స్నేహితుడికి చేయూత



**రామగిరి-ప్రభాతవార్త**

మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన తమ మిత్రుడు రొడ్డ శంకర్ గత కొంత కాలంగా రెండు కిడ్నీలు చెడిపోయి డయాలిసిస్‌తో తన జీవనాన్ని గడుపుతూ వస్తున్నాడు. మిత్రుడు శంకర్ ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన తోటి మిత్రులు సంతోషంలో ఉన్నప్పుడే కాదు బాధల్లో కూడా తోడుండాలని నిర్ణయం తీసుకోని, తమతో చదివిన మిత్రులందరికి విషయాన్ని తెలిపి అందరూ కలిసి తమ మిత్రునికి ఎలాగైనా సహాయం చేయాలని అందరి సహకారంతో 1,08,767(లక్ష ఎనిమిది వేల ఏడువందల అరవై ఏడు)రూపాయలు శంకర్ కుటుంబానికి అందజేసి స్నేహం గొప్పతనాన్ని చాటిచెప్పారు. సహకరించిన పెద్దలకు, మాత్రులకు శంకర్ కృతజ్ఞతలు తెలిపాడు.

# ఘనంగా హోలి వేడుకలు




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార**

జిల్లా కేంద్రంలో ప్రజలు హోలి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం జిల్లా పోలీస్ క్యాంప్ అఫీస్‌లో హోలి వేడుకలు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పోలీసు అధికారులు జిల్లా ఎస్పికి రంగులు చల్లి హోలి శుభాక్షంకాలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హోలి వేడుకలు నిర్వహించారు. వార్డులలో పిల్లాలు పెద్దలు రంగులు చల్లి హోలి శుభాక్షంకాలు తెలుపుకున్నారు. యువతి, యువకులు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# ఆలయాల్లో జువ్వాడి ప్రత్యేక పూజలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 25, ప్రభాతవార్త:-**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామిని, వేముల కుర్తిలోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకిని ప్రత్యేక పూజలు చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్చ్ జువ్వాడి నర్సింగరావు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాద్యక్షడు కాస సంజయ్ కమార్, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ కుమార్, వేముల కుర్తి ఎంపీటీసీ దేశెట్టి మమతా రాజిరెడ్డి, కట్ట మనోజ్, చిట్యాల భూమా రెడ్డి, చిలివేరి నడిపి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# మానవ జీవితం అధ్యాత్మికతకు ముడిపడి ఉంది.. అప్పుడే ప్రశాంత జీవితం సఫలం





**మొదటి పేజీ తురువాయి..**

ఆయన రాకతో బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామి తనయుడు ఆగమ ప్రతిష్ట నిపుణులు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుతో పాటు వందలాది మంది అయ్యప్ప గురుస్వాములు పుర్ణాకుంభంతో విద్యాశంకర భారతికి మేళాతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అప్పటికే ఆలయ ప్రాంగణం ఈహాలోక వైకుంఠంగా సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించబడి, దేదివ్యమానంగా వెలిగిపోతుంది. విద్యాశంకర భారతి స్వామి ఆలయంలోని అన్ని పూజ మందిరాలను స్పృషించి ఆశీస్సులు అందజేసారు. అనంతరం మేళాతాళాల మధ్య, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య శ్రీ అయ్యప్ప ఆలయ శిఖరం ఎక్కి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి శిఖరానికి మహాకుంభాభిషేకం, పుష్పభిషేకాలు నిర్వహించి హారతి అందజేసారు. అనంతరం వందలాది మంది అయ్యప్ప స్వామి భక్తులు ఆలయ శిఖర గోపురం పైకి ఎక్కి అత్యంత భక్తిశ్రద్దలతో బ్రాహ్మణుల మం త్రోశ్చరణల మధ్య స్వామి వారి శిఖరానికి మహా కుంభాభిషేకాలు, పుష్పభిషేకాలు నిర్వహించారు. అనంతరం పుష్పగిరి పీఠాధిపతులు విధ్యశంకర భారతి స్వామి అయ్యప్ప స్వామి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి హారతి ఇచ్చారు. అనంతరం విద్యాశంకర భారతి స్వామి ఆశేశంగా తరలివచ్చిన పట్టణ పుర ప్రముఖులు, పరిసర గ్రామాల ప్రజలు, ఇతర జిల్లాల నుండి వచ్చిన అయ్యప్ప ఆలయాల పాలకమండలి సభ్యులను ఉద్దేశించి పీఠాధిపతులు విద్యాశంకర భారతి స్వామి మానవాళి జీవిత పరమార్ధాన్ని గురించి సుధీర్ఘంగా గీతోపదేశం చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు విద్యాశంకర భారతి స్వామి మాట్లాడుతూ జీవితంలో 10 నెలలు తల్లి గర్భంలో, 12 బాల్యంలో, 14 అనంతమైనది. అని, ఈ మూడు సంఖ్యలలో మానవజీవితం మిళితమై ఉందని, స్వామి వారు వివరించారు. తల్లిగర్భంలో 10మాసాలు ఉన్నప్పుడు తల్లి పడిన బాధ ఆమెకు మాత్రమే తెలుసు ్తంది. 12సంవత్సరాల బాల్యంలో కంటికి రెప్పల కాపాడుతారు. 14 వచ్చే సరికి అనంతమైన ఈ లోకంలోకి అడుగు పెడుతామని, 26-30 సంవత్సరాల లోపు విద్యబుద్దులు, వివాహం, సంతానం అన్ని జరిగిపోతాయని, ఇక 30 దాటక మానవాళి జీవితం అధ్యాత్మికతకు ముడిపడి ఉండాలంటే చిన్ననాటి నుండే తల్లిదండ్రుల ప్రేరణ ఉండాలన్నారు. చిన్ననాటి నుండి మానవ మైండ్ సెట్‌లో ఏది దాగి ఉంటుందో.. అది పెరిగి పెద్దాయ్యాక అది బయటకు వసు ందన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజలు దృడమైన సంకల్పంతో 30సంవత్సరాల క్రితం భూమిపూజ చేసుకుని, ప్రజల విరాళాలతో దేవాలయాన్ని నిర్మించుకుని 25వసంతాలు పూర్తి చేసుకోవడం ఆశామాషీ కాదని, దైవ కృపఅని విద్యాశంకర భారతి స్వామి అన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పూర్వం జమ్మి వృక్షం (శమి) వృక్షాలు ఉండడం పూర్వ కాలం నాటి నుండే ఉండేవని, దేవతలు నడియాడిన చోటనే ఈ వృక్షాలు భూమిపై ఉద్భవిస్తాయన్నారు. నవ చండీహోమం, సుదర్శన హోమాలు చేసుకుని జమ్మికుంట ప్రజలు ఈ ప్రాంతానికి ఎంతో పుణ్యం చేసుకున్నారని అన్నారు. శత చండీహోమాలు జరుపుకోవాలని ఆశీస్తున్నానని స్వామి వారు అన్నారు. బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లే జయేందర్ గురుస్వామి అధ్యాత్మికతను సజీవంగా రానున్న తరాలకు అందించడానికి వారు చేస్తున్న సేవలు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. మానవ జీవితం పండులాంటిదని.. తోడుక తీసి పడేసి, లోపటి ఫలాన్నే తింటామని, మానవ జీవితంలో దేహాన్ని వదిలేసి, ఆత్మ పరమాత్మలో కలిసిపోతుందని భారతిస్వామి వివరించారు. పీఠాధిపతుల రాక జమ్మికుంట ప్రాంతంలో ఎంతో ఆనందోత్సాహాలను నింపింది. పీఠాధిపతులు వచ్చిన సమయంలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణ జే జే ధ్వనులతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు రాజేష్ నంబూద్రి, మహేష్ శర్మ, మణికంఠ శర్మ, నారాయణ మిశ్ర, సుబ్రహ్మణ్య శర్మ, గణేష్ శర్మ, సిద్దార్థ శర్మ, సచిన్ శర్మ, కౌసుబ్ శర్మ, అయ్యప్ప దీక్షలో ఉన్న ఎల్లారెడ్డి గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్ గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివ గురుస్వామి, వేణు గురుస్వామి, బొల్లం తిరుపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, దాసు గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామిలతో పాటు వేలాదిమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు, వృద్దులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా హోళీ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా హోళీ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన హోళీ సంబురాల్లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బంది హోళీ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, ఎఆర్ ఎస్‌సిపి సురేంద్ర, కమిషనరేట్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, సిబ్బంది పాల్గొన్నారు.



# హోళీ పండుగ వేడుకలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హోళీ పండుగను పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్ లాల్, సిబ్బంది హోళీ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రజలకు ఆయన హోళీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్.వి.జెసి జూనియర్ కళాశాలలో హోలీ సంబరాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం కరీంనగర్ నగరంలోని ఎస్.వి.జెసి జూనియర్ కళాశాలలో చదువుతున్న బాలబాలికలు హోళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సంహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు విద్యార్థులతో ఎంతో ఉత్సాహంగా హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. రంగు రంగుల పండుగ అయిన హోలీ విద్యార్థుల జీవితాల్లో రంగుల హరివిల్లు నింపి వారి ఉజ్వల భవితకు నాంది కావాలని కోరారు.

# విద్యార్థులకు మౌలిక విలువలను నేర్పించాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్ వివస్ జనార్దన్‌రావు**

**చొప్పదండి ప్రభాతవార్త** నేటి ఆదునిక నాగరికత సాంకేతిక యుగంలో విద్యార్థులకు మౌళిక విలువలను తప్పకుండా నేర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్ వివస్ జనార్దన్‌రావు అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అద్యక్షతన నిర్వహించిన సంస్కృతి - 2024 కార్యక్రమంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. నేటి ఆదునిక కాలంలో విద్యార్థులుమౌళిక విలువలను నేర్చుకోక మానవ సంబంద ఆత్మీయ విలువలను కోల్పోతున్నారని అన్నారు. నేటి సమాజంలో కొందరూ వారి కన్న తల్లిదండ్రులను వృద్ద ఆశ్రమాలలో చేర్పించి మానవ విలువలను మంట గలుపుతున్నారని అన్నారు. ఇప్పటి నుండి వారిపై ప్రేమానురాగాలను పెంపు చేసుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణతను సాధించాలని సూచించారు.

**- చదువుతోపాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నాం**

**- సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి**

తమ సిద్దార్థ విద్యా సంస్థలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థిని చదువుతోపాటు అన్ని రంగాలలో తీర్చి దిద్దుతున్నామని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సంస్కృతి - 2024 ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థికి మానవ సంబంద విలువలను నైతిక విలువలను చదువుతోపాటే నేర్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని అన్నారు. తమ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా సిద్దార్థ విద్యా సంస్థలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తండ్రి ఆశయం విద్యార్థులకు నాణ్యమైన మౌళిక విలువలతో కూడిన విద్యను అందించాలనే ఆశయంతో శక్తి వంచన లేకుండా విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తున్నామని అన్నారు. తాము గ్రామీణ ప్రాంతాలలో కార్పోరేటుకు దీటుగా విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లక్కిడీప్ ద్వారా లక్కి తల్లిదండ్రులను ఎంపిక చేసారు. ప్రతి ఒక పాటకు ఇద్దరి తల్లిదండ్రులను లక్కిడీప్ ద్వారా ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అకర్ి ్షంచాయి. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలకు నిదర్శనంగా నిలిచాయి.

